


# PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 236, పేజీలు - 08

మంగళవారం, ఫిబ్రవరి 10, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయి

### ఆలోచించి ఓట్లు వేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి

- మోదీ దేశానికి ప్రధానమంత్రి కాబట్టి బడాబాయే అన్న రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ నాయకులు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆగ్రహం
- మజ్లిస్ పార్టీని చూపించి ఇంకా ఎంతకాలం ఓట్లు అడుగుతారని ప్రశ్న
- తెల్లారితే బీజేపీ అసదుద్దీన్‌ను తలుచుకుంటుందని వ్యాఖ్య
- రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో చేసిందన్న ముఖ్యమంత్రి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ప్రజలు తమ భవిష్యత్తును తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం తన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఉన్న రహస్య ఒప్పందాలు పున్నమి నాగు సినిమాలో నాగుపాము, పింజరలు కలిసి డ్యాన్స్ చేసినట్లుగానే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణ ప్రయోజనాలను పక్కనపెట్టి రాజకీయ లబ్ధి కోసం ఒక్కటయ్యాయి అని ఆయన ఆరోపించారు. పన్నెండేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం తెలంగాణకు ఏ ఒక్క జాతీయ ప్రాజెక్టును కూడా తీసుకురాలేదని, చివరికి తాము చెల్లించే పన్నుల వాటాలో కూడా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.కేంద్రం నుంచి నిధులు తెస్తామని ప్రగల్భాలు పలుకుతున్న బండి సంజయ్, కిషన్ రెడ్డిల తీరును రేవంత్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్లే ప్రతి ఒక్క రూపాయిలో కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తుంటే, ఉత్తరాది రాష్ట్రాలైన బీహార్‌కు 6 రూపాయలు, యూపీకి 2.90 రూపాయలు ఇస్తున్నారని గణాంకాలతో వివరించారు. ఈ వివక్షపై బీజేపీ మంత్రులు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్ వరదల సమయంలో ఇచ్చిన హామీలను గాలికొదిలేశారని, గల్లీ ఎన్నికలకు మోదీకి ఏం సంబంధం.. మోదీ వచ్చి డ్రైనేజీ క్లీన్ చేస్తారా అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై కూడా ముఖ్యమంత్రి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల్లో మళ్ళీ ఓట్లు అడగడానికి కేసీఆర్

2లో..

## సుప్రీంలో దీదీకి ఎదురుదెబ్బ

- ఎస్ఐఆర్‌పై సంచలన ఆదేశాలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పశ్చిమ్ బెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను సవాల్ చేస్తూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన సమాధానంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పాంచోలిల ధర్మాసం విచారించింది. 1.36 కోట్ల మంది ఓటర్లు తార్కిక వ్యత్యాస జాబితాలో ఉన్నారని, 'ఇంటిపేర్లలో అక్షరదోషాలు' లేదా పెళ్లి తర్వాత మహిళల చిరునామాలలో మార్పు వంటి చిన్న చిన్న లోపాల ఆధారంగా వారి పేర్లు తొలగించారని బెంగాల్ సీఎం

2లో..

## లోక్‌సభలో హైడ్రామా

- స్పీకర్ ఓం బిర్లాపైనే అవిశ్వాస తీర్మానం.?



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ రాజధానిలో బడ్జెట్ సమావేశాల వేడి రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. లోక్‌సభలో తమ గొంతు నొక్కేస్తున్నారని, ప్రతిపక్ష నేతలకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆరోపిస్తూ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టేందుకు విపక్ష 'ఇండియా' కూటమి గట్టిగా యోచిస్తోంది. పార్లమెంటరీ చరిత్రలో స్పీకర్‌పైనే ఇలాంటి తీర్మానం తీసుకురావాలని చూడటం అత్యంత అరుదైన పరిణామం కాగా అంతా ఆసక్తిగా గమనిస్తున్నారు.

### విపక్షాల ప్రధాన ఆరోపణలు ఇవే..

విశ్వసనీయ వర్గాల

2లో..

## నియోజకవర్గాలకు ర్యాంకులు..
## ఎమ్మెల్యేల పనితీరుకు మార్కులు

- ఏపీలో 175 నియోజకవర్గాల పనితీరుపై ప్రభుత్వ ర్యాంకులు
- 93 శాతం మార్కులతో ప్రథమ స్థానంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం
- రెండో స్థానంలో నిలిచిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నియోజకవర్గం గాజువాక
- ఏం గ్రేడులో 21, ఏ గ్రేడులో 153, బీ గ్రేడులో ఒకే ఒక్క నియోజకవర్గం
- ఎమ్మెల్యేల పనితీరు, పథకాల అమలు ఆధారంగా ర్యాంకుల కేటాయింపు




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన నియోజకవర్గాల పనితీరు సూచీలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పరుగులు పెడుతోంది. వివిధ అభివృద్ధి ,సంక్షేమ సూచికల ఆధారంగా 175 నియోజకవర్గాల ర్యాంకింగ్స్ ఇచ్చింది. ప్రభుత్వం నిర్దేశించిన వివిధ అభివృద్ధి సూచికలు , సంక్షేమ పథకాల అమలు, ప్రజల సంతృప్తిని ప్రాతిపదికగా తీసుకుని ప్రకటించిన ఈ ర్యాంకుల్లో మెజారిటీ నియోజకవర్గాలు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాయి. మొత్తం 175 నియోజకవర్గాల్లో 21

2లో..

## ముగిసిన పుర ప్రచార హోరు

- రేపే పోలింగ్, 13న ఫలితాలు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో గెలుపు జెండా ఎగురవేయాలని ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ శ్రేణులు శక్తివంచన లేకుండా శ్రమించాయి. సోమవారం సాయంత్రంతో మైకులు మూతపడటంతో, అభ్యర్థులు ఇప్పుడు అంతర్గత సమావేశాలు, ఇంటింటి ప్రచారంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఎన్నికల ప్రచారానికి గడువు ముగియడంతో 48 గంటల పాటు సైలెంట్ పీరియడ్ అమల్లోకి వచ్చింది. రాజకీయ పార్టీలు ర్యాలీలు,

2లో..

## కోట్లు కురిపిస్తున్న మేడారం హుండీలు

- రూ.11.83 కోట్ల ఆదాయం, మరో రెండ్రోజులు లెక్కింపు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఇటీవల పూర్తయిన సంగతి తెలిసిందే. దాదాపు రెండున్నర కోట్ల మంది భక్తులు వచ్చి అమ్మవార్లను దర్శించుకున్నట్లు తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది. ఇక మేడారంలో ఏర్పాటు చేసిన హుండీలను హనుమకొండకు తీసుకువచ్చి టీటీడీ కల్యాణ మండపంలో గత గురువారం రోజున లెక్కింపు ప్రక్రియను రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులు ప్రారంభించారు. ఇవాళ్టికి గత 5 రోజులుగా హుండీలను లెక్కించే పనిలో దేవాదాయ శాఖ సిబ్బంది తలమునకలై ఉన్నారు. ఇక ఐదోరోజు 163 హుండీలను లెక్కించిన అధికారులు ఇప్పటివరకు వచ్చిన ఆదాయం వివరాలను వెల్లడించారు. సోమవారం ఒక్కరోజే 163 హుండీలను లెక్కించగా అందులో మొత్తం రూ. 1.12 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటివరకు గత 5 రోజుల్లో మొత్తం 788 హుండీలను లెక్కించినట్లు దేవాదాయ శాఖ అధికారులు వెల్లడించారు. ఇందులో

2లో..

## క్షేత్రస్థాయిలో పర్యటించండి

### విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు




అమరావతి (ప్రశ్న న్యూస్) వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే పటిష్టమైన చర్యలు చేపట్టాలని, హాస్టళ్లలో విద్యార్థులు అనారోగ్యం పాలైతే సంబంధిత జిల్లా కలెక్టర్లు, మంత్రులనే బాధ్యుల్ని చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గట్టిగా హెచ్చరించారు. ప్రభుత్వ పాలసీలు క్షేత్రస్థాయిలో ఎలా అమలవుతున్నాయో తెలుసుకునేందుకు మంత్రులు, కార్యదర్శులు తప్పనిసరిగా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పాలసీలు సమర్థవంతంగా అమలైతేనే ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవారం అమరావతి సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల రాష్ట్రం 14 శాతం అధిక వడ్డీతో అప్పులు చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక క్రమశిక్షణను గాడిలో పెట్టి, రాష్ట్ర క్రెడిట్ రేటింగ్ పెంచడం ద్వారా వడ్డీ భారాన్ని తగ్గించుకునేందుకు రుణాలను రీషెడ్యూల్ చేస్తున్నామని వివరించారు. ప్రతి ఐదేళ్లకు జీఎస్‌డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

### ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి

ఆరోగ్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం సూచించారు. జూలై నాటికి 66 లక్షల హైరిస్క్ కేసులకు హెల్త్ స్క్రీనింగ్ పూర్తి చేయాలని, 5 లక్షల మంది హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చేపట్టాలని

2లో..

## రేవంత్ రెడ్డిలా ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి మాట్లాడలేదు

- కేసీఆర్‌ను, కార్యకర్తలను తిడితే ఊరుకునేది లేదని హెచ్చరిక
- రెండేళ్ల తర్వాత పాతాళంలో దాక్కున్నా ఊరుకునేదని వ్యాఖ్య



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అన్న ఎన్టీఆర్‌ను, ఆ తర్వాత చంద్రబాబు, వైఎస్సార్, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్‌లను చూశామని, కానీ రేవంత్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రిని మనం చూడలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. హామీల గురించి అడిగితే 'లాగులో తొండలు విడిచిపెడుతా', 'గుడ్లు పీకి గోటీలు ఆడుతా', 'పేగులు తీసుకుని మెడలో వేసుకుంటా' అని అంటున్నారని, కానీ ఇంతమంది ముఖ్యమంత్రులను మనం చూసినా వారెవరూ ఇలా మాట్లాడలేదని అన్నారు. భూపాలపల్లి, పరకాలలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాను రద్దు చేయనని ముఖ్యమంత్రి చెబుతున్నారని, అసలు ఆయన రద్దు చేయడానికి, జిల్లాను ఆయన చేశాడా అని ప్రశ్నించారు.

2లో..

## సీఎం ఎవరైనా మా దగ్గరికి రావాల్సిందే

- అక్బరుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం రేపుతున్నాయి. ప్రస్తుత, గత ముఖ్యమంత్రులను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి కారణం అయ్యాయి. మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్న అక్బరుద్దీన్ ఓవైసీ ప్రచారం ముగింపు రోజున కరీంనగర్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రుల వద్దకు తాము వెళ్లం అని వాళ్లే తమ వద్దకు వస్తారని పేర్కొన్నారు. అది రెడ్డి అయినా, రావు అయినా తమ దగ్గరికి రావాల్సిందేనని తేల్చి చెప్పారు. తాము ముఖ్యమంత్రుల

2లో..

## రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి

### - ఏప్రిల్‌లో కవిత కొత్త పార్టీ ప్రకటన.?

- పార్టీ గుర్తింపు కోసం కేంద్ర ఎన్నికల సంఘానికి దరఖాస్తు - సామాజిక తెలంగాణే లక్ష్యమంటూ ప్రకటన
- త్వరలో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీకి అవకాశం




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త అధ్యాయానికి తెరలేవనుంది. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేతృత్వంలోని తెలంగాణ జాగృతి సంస్థ త్వరలోనే రాజకీయ పార్టీగా రూపాంతరం చెందనుంది. కొత్త పార్టీ ఏర్పాటు కోసం గత నెలలోనే కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) దరఖాస్తు చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అన్ని ప్రక్రియలు సజావుగా పూర్తయితే వచ్చే ఏప్రిల్ చివరి వారంలో లేదా మే మొదటి వారంలో పార్టీని లాంఛనంగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి

2లో..

# సుప్రీంలో దీదీకి ఎదురుదెబ్బ

ఆరోపించారు. గతవారం ఈ కేసులో ఆమె స్వయంగా తన వాదనలు వినిపించిన విషయం తెలిసిందే. న్యాయం మూసిన తలుపుల చాటున దుఖిస్తోందని, తమకు ఎక్కడా న్యాయం జరగడం లేదని దీదీ ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే, 8,300 మంది మైక్రో-అబ్జర్వర్లుగా ఈసీ నియమించిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎటువంటి అధికారం లేకుండా రాజ్యాంగ విరుద్ధంగా ఓటరు జాబితా నుంచి అర్హుల పేర్లను తొలగిస్తున్నారని దీదీ ఆరోపించారు. ఈ సందర్భంగా సీజేఐ ధర్మాసనం స్పందిస్తూ 'ఏవైనా ఆదేశాలు లేదా స్పష్టత అవసరమైతే, మేము జారీ చేస్తాం కానీ ఎస్ఐఆర్ ప్రక్రియకు ఎటువంటి అడ్డంకిని మేము అనుమతించం దీనిని అన్ని రాష్ట్రాలు అర్థం చేసుకోవాలి' అని వ్యాఖ్యానించింది. మైక్రో అబ్జర్వర్ల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి తాము ఐదు లేఖలు రాసినా వారు స్పందించకపోవడమే తామే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను నియమించాల్సి వచ్చిందని ఈసీ తరపున లాయర్ కోర్టుకు వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు అవసరమైన అధికారుల పేర్ల వివరాలను బెంగాల్ ప్రభుత్వం తమకు అందజేయలేదని ఆరోపించారు. దీనిపై బెంగాల్ ప్రభుత్వం తరపున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ ఎన్నికల సంఘం ఎప్పుడూ గ్రూప్-బి అధికారులను కోరలేదని, రాష్ట్ర ప్రభుత్వానికి అలాంటి అభ్యర్థన ఏదీ చేయలేదని తెలిపారు.మమతా బెనర్జీ తరపున హాజరైన శ్యామ్ దివాన్ ఈసీ వాదనలను తిప్పికొడుతూ పేర్లు సిద్ధంగా ఉన్నాయని, వాటిని ఎన్నికల కమిషన్‌కు పంపారని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ మేము ఫిబ్రవరి 4న ఆదేశాలు ఇస్తే ఫిబ్రవరి 7న ఉదయం 12 గంటల వరకూ ఎందుకు పంపలేదని బెంగాల్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'మైక్రో-అబ్జర్వర్ల స్థానంలో 8,000లకుపైగా గ్రూప్ బి అధికారుల పేర్లను పంపడంలో ఎందుకు జాప్యం జరిగింది' అని సీజేఐ నిలదీశారు.

# బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయి

కుటుంబానికి ఏం ముఖం ఉంది అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా వందల కోట్లు వసూలు చేసిన ఉన్మాద పాలన వారిదని, విచారణకు పిలిస్తే ముసుగులు వేసుకుని తప్పించుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుల అరెస్టు కాకుండా బీజేపీ వాళ్లను కాపాడుతోందని, యాసిడ్ పోసి కడిగితే తప్ప బీఆర్ఎస్ పట్టిన పీడ వదలదని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగబద్ధంగా వచ్చే నిధులను కూడా తామే తెచ్చామని గొప్పలు చెప్పుకోవడం అన్యాయమన్నారు.అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను రేవంత్ రెడ్డి ఏకరువు పెట్టారు. మొదటి తారీఖునే జీతాలు ఇవ్వడం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంచడం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం రూ.9 వేల కోట్లు కేటాయించడం వంటి విజయాలను ప్రస్తావించారు. కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశామని, 70 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని గుర్తు చేశారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టులతో తెలంగాణ భవిష్యత్తును మారుస్తున్నామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల తీర్పులో పన్నెండేళ్ల మోదీ పాలన, పదేళ్ల బీఆర్ఎస్ అరాచకం,యు రెండేళ్ల కాంగ్రెస్ ప్రజాపాలనను బేరీజు వేసుకోవాలని ఓటర్లను కోరారు. ఈ ప్రభుత్వం మీది.. మీ కోసం పనిచేస్తుంది. తెలంగాణ ప్రయోజనాల కోసం కేంద్రంతో కొట్లాడడానికైనా సిద్ధం అని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. మరో ఎనిమిదేళ్ల పాటు తామే అధికారంలో ఉంటామని, అభివృద్ధి చేసే బాధ్యతను ముఖ్యమంత్రిగా, మున్సిపల్ మంత్రిగా తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# లోక్‌సభలో హైడ్రామా

సమాచారం ప్రకారం సోమవారం ఉదయం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ భేటీలో టీఎంసీ, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీ, ఆర్జేడీ, శివసేన (యూబీటీ) వంటి ప్రధాన పక్షాలు పాల్గొన్నాయి. అయితే విపక్షాలు స్పీకర్‌పై మండిపడటానికి ప్రధానంగా మూడు కారణాలు కనిపిస్తున్నాయి. అందులో మొదటిది రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని మాట్లాడనివ్వకుండా స్పీకర్ అడ్డుకున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అంతేకాకుండా కాంగ్రెస్ ఎంపీలు, మహిళా నేతలను కించపరిచేలా మాట్లాడిన బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబేపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఆయన పట్ల పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని చెప్పుకొస్తున్నారు. ప్రతిపక్ష నేత ఖర్గేకు రాజ్యసభలో ప్రసంగించే అవకాశం దక్కక పోవడంతో విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. అటు లోక్ సభలోనూ విపక్షాల నిరసనలతో సభా కార్యకలాపాలు పదేపదే స్తంభించాయి.

### అవిశ్వాస తీర్మానం నిబంధనలు ఏమిటి.?

రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(సీ) ప్రకారం స్పీకర్‌ను తొలగించేందుకు తీర్మానం ప్రవేశ పెట్టవచ్చు. దీని కోసం కనీసం 14 రోజుల ముందు నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది.

లోక్‌సభలో ఈ తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలంటే కనీసం 50 నుంచి 100 మంది ఎంపీల మద్దతు లేదా సంతకాలు అవసరం. ప్రస్తుతం విపక్షాలు ఆ సంతకాల సేకరణలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. దీనిపై కాంగ్రెస్ నేతలు స్పందిస్తూ "మా తదుపరి చర్యల కోసం వేచి చూడండి" అంటూ పరోక్షంగా ఈ వార్తను ధృవీకరించారు.

### ఒకవేళ తీర్మానం అమల్లోకి వస్తే.?

ఒకవేళ ఈ తీర్మానం అమల్లోకి వస్తే అది బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి నైతిక సంకటంగా మారుతుంది. అయితే లోక్‌సభలో ప్రభుత్వానికి మెజారిటీ ఉన్నందున ఈ తీర్మానం వీగిపోయే అవకాశం ఉన్నప్పటికీ రాజకీయంగా స్పీకర్ స్థానాన్ని వివాదాల్లోకి నెట్టడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని విపక్షాలు భావిస్తున్నాయి.

# నియోజకవర్గాలకు ర్యాంకులు.. ఎమ్మెల్యేల పనితీరుకు మార్కులు

నియోజకవర్గాలు ఏ ప్లస్ (ఏం) గ్రేడ్ సాధించగా, 153 నియోజకవర్గాలు ఏ గ్రేడ్ దక్కించుకున్నాయి. కేవలం ఒకే ఒక నియోజకవర్గం బి గ్రేడ్‌కు పరిమితం కావడం గమనార్హం. వీటిలో 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన 13 నియోజకవర్గాలు రాష్ట్రానికి రోల్ మోడల్స్‌గా నిలిచాయి.

### నియోజకవర్గంలో సుజనా చౌదరి మార్క్ పాలన

రాష్ట్రంలోనే 93 శాతం మార్కులతో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నది విజయవాడ పశ్చిమ నియోజకవర్గం. ఎమ్మెల్యే సుజనా చౌదరి మార్క్ అభివృద్ధికి నిదర్శనంగా నిలిచింది. ఇక్కడ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యలు, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, పారిశుద్ధ్య నిర్వహణలో సాధించిన పురోగతి ఈ ర్యాంకు సాధనలో కీలక పాత్ర పోషించాయి. క్షేత్రస్థాయిలో ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడం , విద్యా, వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో సుజనా చౌదరి చూపిన చొరవ ఈ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెట్టింది.

### రెండో స్థానంలో గాజువాక.. మూడో స్థానంలో కాకినాడ సిటీ

రెండవ స్థానంలో నిలిచిన గాజువాకకు 92 మార్కులు వచ్చాయి. నియోజకవర్గం పారిశ్రామికాభివృద్ధి , స్థానిక మౌలిక వసతుల కల్పనలో ఆదర్శంగా నిలిచింది. స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలోని కాలుష్య నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడం మరియు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టారు. అలాగే, మూడవ స్థానాన్ని దక్కించుకున్న కాకినాడ నగర నియోజకవర్గం స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల అమలులోనూ, పారదర్శకమైన ప్రజా పంపిణీ వ్యవస్థలోనూ మేటిగా నిలిచింది. డిజిటల్ గవర్నెన్స్‌ను ప్రజలకు చేరువ చేయడంలో ఈ నియోజకవర్గ ప్రజాప్రతినిధుల కృషి స్పష్టంగా కనిపిస్తోంది.

### అన్ని నియోజకవర్గాలను ఏ ప్లస్‌కు పెంచేందుకు కసరత్తు

అలాగే నాలుగవ స్థానంలో నిలిచిన విజయవాడ తూర్పు నియోజకవర్గం కూడా పారిశుద్ధ్యం, పౌర సేవలలో అద్భుతమైన స్కోరును సాధించింది.

ఈ ర్యాంకింగ్స్ కేవలం అంకెలకు పరిమితం కాకుండా, ఎమ్మెల్యేల మధ్య ఆరోగ్యకరమైన పోటీని పెంచడానికి దోహదపడుతున్నాయి. ప్రతి రూపాయి ప్రజల కోసమే ఖర్చు కావాలన్న ప్రభుత్వ సంకల్పం, ఈ ఫలితాల ద్వారా క్షేత్రస్థాయిలో ప్రతిబింబిస్తోంది. ఏ ప్లస్ నియోజకవర్గాల స్ఫూర్తితో మిగిలిన ప్రాంతాల్లో కూడా పాలనను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

# ముగిసిన పుర ప్రచార హోరు

బహిరంగ సభలు నిర్వహించడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించింది. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుండగా, ఫిబ్రవరి 13న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రచారం ముగియడంతో అభ్యర్థులు ఇప్పుడు తెరవెనుక వ్యూహాలకు పదును పెడుతున్నారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే పోలింగ్ కోసం సర్వం సిద్ధం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 116 మున్సిపాలిటీలు, 7 నగరపాలక సంస్థల ఎన్నికలు జరుగుతున్నాయి. వీటి పరిధిలో ఉన్న 2,996 వార్డుల్లో తమ ప్రతినిధులను ఎన్నుకునేందుకు ఓటర్లు సిద్ధమయ్యారు. మొత్తం 12,993 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలవగా, వారి భవితవ్యాన్ని తేల్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా 8,203 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. సుమారు 52 లక్షల 43 వేల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. సుమారు పాతిక వేల మంది పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా తప్పదని ఈసీ హెచ్చరించింది. సోషల్ మీడియా, మొబైల్ ప్రచారాలపై కూడా ఆంక్షలు విధించారు. శాంతియుత వాతావరణంలో పోలింగ్ జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఓటర్లు పెద్ద ఎత్తున తరలివచ్చి ఓటు వేయాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ,బీజేపీ మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. అధికార కాంగ్రెస్ తన పట్టును నిరూపించుకోవాలని చూస్తుంటే, ప్రతిపక్ష పార్టీలు తమ ఉనికిని కాపాడుకోవాలని శ్రమిస్తున్నాయి. పట్టణ ఓటర్ల తీర్పు ఎలా ఉండబోతుందనేది ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

# కోట్లు కురిపిస్తున్న మేడారం హుండీలు

మొత్తంగా ఇప్పటివరకు రూ.11.83 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఇందులో మన దేశ కరెన్సీతోపాటు విదేశాలకు చెందిన నోట్లు వస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు దాదాపు 18 దేశాలకు చెందిన నోట్లు వచ్చాయని వెల్లడించారు. మిగిలిన హుండీల లెక్కింపు ప్రక్రియ కూడా ముమ్మరంగా సాగుతోందని ఆలయ సిబ్బంది పేర్కొన్నారు. లెక్కింపు పూర్తి కావడానికి మరో రెండ్రోజుల సమయం పట్టవచ్చని సిబ్బంది అంచనా వేశారు. ఇప్పటివరకు డబ్బులు మాత్రమే లెక్కిస్తుండగా ఈ నోట్లు మొత్తం లెక్కించడం పూర్తి అయిన తర్వాత బంగారం, వెండి వస్తువులను వాటి బరువు ఆధారంగా విలువను నిర్ధరించనున్నట్లు వెల్లడించారు. మరోవైపు మేడారం మహాజాతరలో ఏర్పాటు చేసిన హుండీల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయంలో 33 శాతాన్ని మేడారం పూజారులకు అందించనున్నారు. ఇక గతంలో నిర్వహించిన మహాజాతరలో సుమారు రూ.13 కోట్ల ఆదాయం సమకూరింది. అయితే ఈసారి భారీగా పెరగనున్నట్లు దేవాదాయ శాఖ అభిప్రాయం వ్యక్తం చేస్తోంది. గతంతో పోల్చితే 3 రెట్లు అధికంగా హుండీ ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# క్షేత్రస్థాయిలో పర్యటించండి

లక్ష్యంగా నిర్దేశించారు. గర్భిణుల్లో సిజేరియన్లు తగ్గించి, సాధారణ ప్రసవాలు పెరిగేలా అవగాహన కల్పించాలన్నారు. మాతాశిశు సంరక్షణ కోసం 'కేర్ అండ్ గ్రో' కార్యక్రమాన్ని, అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందించాలని చెప్పారు. రాష్ట్ర జనాభా నిర్వహణ కోసం మార్చి నాటికి 'పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ' తీసుకురానున్నట్లు సీఎం వెల్లడించారు. విద్యారంగంలో ఒత్తిడి లేని విద్యావిధానం అమలు చేయాలని, పదో తరగతి ఫలితాల్లో మెరుగుదలకు 100 రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల ఆత్మహత్యలు జరగకూడదని, నూతన ఆవిష్కరణలకు స్వేచ్ఛాయుత వాతావరణం ఉండాలని అభిప్రాయపడ్డారు.

### నీటి సంరక్షణ, అభివృద్ధిపై కీలక సూచనలు

రాష్ట్రంలోని 38 వేలకు పైగా ఉన్న చిన్న నీటిపారుదల చెరువులను పరిరక్షించాలని, భూగర్భ జలాలను 'నీటి బ్యాంకు' తరహాలో వాడాలని సూచించారు. పారిశ్రామిక కాలుష్యంతో జలాలు కలుషితం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అల్లూరి జిల్లా లంబసింగిలో కుంకుమ పువ్వు సాగు, ఏలూరు సమీపంలో కోకో సిటీ ఏర్పాటు వంటి వినూత్న ప్రాజెక్టులకు అవకాశాలున్నాయని, వీటిని ప్రోత్సహించాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిలా ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి మాట్లాడలేదు

జిల్లాను రద్దు చేస్తే భూపాలపల్లి ప్రజలు వీపు చింతపండు చేస్తారని కేటీఆర్ అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిడితే ఊరుకునేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. "నీ టైమ్ అంతా రెండేళ్లే. ఆ తర్వాత గులాబీ జెండా ఎగురుతుంది. ఆ తర్వాత నువ్వు పాతాళంలో దాక్కున్నా వదిలి పెట్టం, పొట్టోడా. కేసీఆర్‌తో పాటు మా కార్యకర్తలను అంటే ఊరుకునేది లేదు" అని అన్నారు. తిడితే తనను, ఇతర నాయకులను తిట్టుకోవచ్చని, కానీ కేసీఆర్‌ను, బీఆర్ఎస్ కార్యకర్తలను తిడితే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎంతమంది దేవుళ్లు ఉంటే అంతమంది దేవుళ్లను మొక్కుకున్నా అధికారంలోకి వచ్చాక వదిలి పెట్టేది లేదని అన్నారు. ఆయన పేరు అనుముల రేవంత్ రెడ్డి కాదని, లాగుల తొండల్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్రంలో పాలన పక్కకు పెట్టి కుంభకోణాలకు తెరలేపారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఇప్పటి వరకు ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని విమర్శించారు.సింగరేణిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బావమరిది కలిసి దోచుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ప్రజలను ఆ పార్టీ నాయకులు ముంచుతారని హెచ్చరించారు. రూ.4 వేల పెన్షన్, తులం బంగారం, రైతుబంధు పెంపు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తే హామీలు అమలవుతాయని ఓటర్లకు సూచించారు.

# సీఎం ఎవరైనా మా దగ్గరికి రావాల్సిందే

దగ్గరికి వెళ్లాల్సిన అవసరం లేదని పనులు కావాలన్నా, అధికారం కావాలన్నా సీఎంలే తమ వద్దకు రావాల్సి ఉంటుందని అక్బరుద్దీన్ వ్యాఖ్యానించారు. తమ సపోర్ట్ లేకుండా రాజకీయాలు చేయడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఎంఐఎం పార్టీ మద్దతు అనేది రాష్ట్రంలో కేవలం ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితం కాదని పేర్కొన్న అక్బరుద్దీన్ ఓవైసీ తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసే శక్తి తమ పార్టీకి ఉందని తెలిపారు. ఇక కొన్ని నెలల క్రితం జరిగిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో తమ మద్దతు లేకుండానే కాంగ్రెస్ పార్టీ గెలిచిందా అని అక్బరుద్దీన్ ఓవైసీ ప్రశ్నించారు. కాంగ్రెస్ సాధించిన విజయంలో ఎంఐఎం పాత్ర కీలకమని దాన్ని హస్తం పార్టీ నేతలు మర్చిపోకూడదని పరోక్షంగా తీవ్ర హెచ్చరికలు చేశారు. తమ ఎంఐఎం పార్టీ అవసరం కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడూ ఉంటుందనే విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లోనూ ఎంఐఎం బ్రదర్స్ (అసదుద్దీన్ ఓవైసీ, అక్బరుద్దీన్ ఓవైసీ) సత్తా ఏంటో చూపిస్తామని స్పష్టం చేశారు. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను గుర్తు చేసిన అక్బరుద్దీన్ ఓవైసీ రానున్న మున్సిపల్ ఎన్నికల్లోనూ ఎంఐఎం పార్టీ కింగ్ మేకర్‌గా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు రాష్ట్రవ్యాప్తంగా అద్భుత ప్రతిభ కనబరుస్తారని పేర్కొన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో తమ పార్టీ బలం ఏంటో ప్రత్యర్థులకు చూపిస్తామని ఎంఐఎం కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి అత్యధిక వార్డులను దక్కించుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి

సస్పెన్షన్‌కు గురైన తర్వాత తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన కవిత, సొంత రాజకీయ వేదిక ఏర్పాటుపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా 'జాగృతి జనంబాట' పేరుతో ప్రజల్లోకి వెళ్తూ క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుంటున్నారు. పార్టీ విధానాల రూపకల్పన కోసం వివిధ వర్గాల అభిప్రాయాలు సేకరించేందుకు 50 కమిటీలను ఏర్పాటు చేశారు.

"సామాజిక తెలంగాణ" సాధనే లక్ష్యంగా తన పార్టీ పనిచేస్తుందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని కవిత ఇప్పటికే స్పష్టం చేశారు. ఈసీఐ నుంచి పార్టీకి సకాలంలో గుర్తింపు లభిస్తే త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికల బరిలోనూ నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది. పార్టీ వ్యూహాల రూపకల్పనలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ పాత్ర కూడా ఉండొచ్చనే ప్రచారం జరుగుతోంది. తనకు సెంటిమెంట్ ఎక్కువని, పార్టీ ప్రకటనకు మంచి ముహూర్తం కోసం ఎదురుచూస్తున్నానని కవిత ఇటీవల వ్యాఖ్యానించడం ఈ పరిణామాలకు బలం చేకూరుస్తోంది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# క్రీడలతో మానసిక, పని ఒత్తిళ్లను అధిగమించవచ్చు

**- టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి**

**తిరుపతి,** ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీల ప్రారంభంశ్రీవారి దర్శనార్థం లక్షలాది భక్తులకు నిత్యం విశేష సేవలు అందిస్తున్న టిటిడి ఉద్యోగులు ఎదుర్కొనే మానసిక మరియు పనిఒత్తిడులను క్రీడల ద్వారా సమర్థంగా అధిగమించవచ్చని టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలు సోమవారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలోని పరేడ్ మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు ఈవో, ఉద్యోగులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పలువురు ఉన్నతాధికారులతో కలిసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, బెలూన్లు మరియు శాంతి కపోతాలను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టిటిడి ఉద్యోగులు రోజువారీ జీవితంలో ఏదో ఒక క్రీడను అలవాటు చేసుకుంటే ఒత్తిళ్లను అధిగమించడంతో పాటు మరింత ఉత్సాహంతో, బాధ్యతతో విధులు నిర్వర్తించగలరని తెలిపారు. క్రీడలు జీవితం యొక్క భాగమైతే శారీరక ఆరోగ్యంతో పాటు ఉల్లాసం, సమయపాలన, ప్రణాళికా దృక్పథం, సానుకూల ఆలోచన, మంచి ప్రవర్తన, క్రమశిక్షణ, కార్యనిర్వహణ నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు, సంక్షోభ నిర్వహణ సామర్థ్యం మరియు అందరిని కలుపుకుని ముందుకు సాగే తత్వం అలవడతాయని చెప్పారు.మన ఆలోచనలకు అనుగుణంగానే మన ప్రవర్తన ఉంటుందని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, మానసిక వికాసం దృష్ట్యా 1977 సంవత్సరం నుంచి ప్రతి ఏడాది ఉద్యోగుల క్రీడాపోటీలను నిర్వహిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఉద్యోగి రోజూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు.అదనపు ఈవో వాలీబాల్ మ్యాచ్‌తో క్రీడాపోటీలను ప్రారంభించారు. పురుషులు, మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక ప్రతిభావంతులు, సీనియర్ అధికారులు, రిటైర్డ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ క్రీడల్లో టగ్ ఆఫ్ వార్, చెస్, వాలీబాల్, క్యారమ్స్, బాల్ బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, షటిల్, టెన్నిస్ తదితర అంశాలు ఉన్నాయి.

# ఛలో శ్రీశైలం పిలుపు ఉపసంహరణ

**హైదరాబాద్** శ్రీశైలం పాతాళ గంగలో అక్రమంగా నిర్మించిన దర్గాను తొలగించాలని పిబ్రవరి 14న చలో శ్రీశైలం పిలుపును ఉపసంహరించుకుంటున్నట్లు పలు హిందు సంఘాలు స్పష్టం చేశాయి.హైద్రాబాద్, హైదర్ గుడాలో పలు ధార్మిక హిందు సంఘాలు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నేతలు మాట్లాడుతూ...శ్రీశైలం పాతాళ గంగలో అక్రమంగా నిర్మించిన దర్గాను తొలగించాలని పిలుపునిచ్చిన హిందు సంఘాల ఒత్తిడి మేరకు ప్రభుత్వం ఆ దర్గాను తొలగించింది. దాంతో తాము ఇచ్చిన చలో శ్రీషైలం పిలుపును ఉపసంహరించుకుంటున్నామని తెలియజేశారు. హిందువులు, శివ సాధువులు అందరి ఐక్యమత్య పోరాటంతో ఈ దర్గాను తొలగించారని,ఈ విజయం అన్ని హిందు సంఘాల విజయం అని తెలిపారు.హిందు ఆలయాల పై,ఆలయాల భూములను ఆక్రమించిన ఘటనలపై హిందువులందరు ఏకంమై హిందువు ఆలయాలను పరిరక్షించాలని అన్నారు. ,అక్రమార్కులపై ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలని కోరారు

# అంబటి రాంబాబుకి 22 వరకు రిమాండ్

**గుంటూరు.**మాజీ మంత్రి అంబటి రాంబాబు కి కోర్టు ఈ నెల 22 వరకు రిమాండ్ విధించింది. దాంతో అయనను పోలీసులు గుంటూరు కోర్ట్ నుంచి రాజమండ్రికి తరలించారు. మాజీ మంత్రి అంబటిని మాజీ హోం మంత్రి వనిత కలిసారు. కోర్టు ప్రాంగణలో రాంబాబు కుటుంబ సభ్యులు తో మాట్లాడారు.

# ప్రేమ జంట కుటుంబం గ్రామ బహిష్కరణ

**- పోలీసులను ఆశ్రయించిన బాధితులు**

**ఒంగోలు** కులాంతర వివాహం చేసుకుని గ్రామంలో నివాసం ఉంటున్న ప్రేమజంట ను గ్రామ బహిష్కరణ చేసినందుకు ఆ గ్రామ పెద్దలు తమ కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నారని ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన సాత్విక,రాజేష్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.యస్.సి కులానికి చెందిన సాత్విక,గౌడ కులానికి చెందిన రాజేష్ గత ఆరు నెలల క్రితం తల్లిదండ్రులను ఒప్పించి ప్రేమ వివాహం చేసుకున్నారు.

అయితే గ్రామంలో కుల పెద్దలు కులాంతర వివాహాన్ని జీర్ణించుకోలేక ఆ కుటుంబాన్ని గ్రామము నుండి వెలివేసిందుకు కుట్రలు చేస్తున్నారని, ఒక దళిత వర్గానికి చెందిన మహిళను పెళ్లి చేసుకొని తమ ఊర్లో ఉంటున్నారని అది తమ కులానికి అవమానంగా భావించిన గ్రామ పెద్దలు,అదే గ్రామానికి చెందిన ముక్కు మాధవి అనే మహిళ దగ్గర 12 లక్షలు అప్పుతీసుకున్నాడని ఆ అప్పు తీర్చాలని తప్పుడు పత్రాలు సృష్టించి తమ కుటుంబన్నీ వేధింపులు గురిచేస్తున్నారని, లేదంటే ఊరు వదిలిపెట్టి వెళ్ళలని హెచ్చరిస్తున్నారు. తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారి నుండి రక్షణ కల్పించాలని, సాంఘిక బహిష్కరణల నుండి తమను తమ కుటుంబాన్ని కాపాడాలని ప్రేమజంట పోలీసులను ఆశ్రయించారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు...

# వక్ఫ్ భూములు కాపాడండి

**ఒంగోలు** వక్ఫ్ బోర్డ్ భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడాన్ని నిరసిస్తూ ముస్లిం మైనార్టీ వర్గాలు జిల్లా కలెక్టర్ భవనం వద్ద ధర్నా నిర్వహించారు. తరువాత ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజా బాబుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళగిరి లో అంజమమ్ హిమమ్ చెందిన సుమారు 71 ఎకరాల భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టం దారుణమని అన్నారు. తమ భూములను కాపాడాలని కోరారు. వేల ఎకరాల భూమిని రైతుల వద్ద నుండి సేకరించారని,అవి సరిపోక ముస్లిం మైనారిటీలకు సంభంచిన భూములను బలవంతంగా లాక్కోవడం అన్యాయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ వర్గాలకు చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# చివరి రోజు అభ్యర్థుల తిప్పలు

**మంచిర్యాల** మంచిర్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం తుది దశకు చేరింది. సాయంత్రం 5 గంటలకు మైకులు మూగబోయాయి. చివరి రోజు అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడా నికి తిప్పలు పడ్డారు. మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల కార్పొరేషన్ తో పాటు నాలుగు మున్సిపాలిటీలకు గాను ప్రచారాలు సాయంత్రం ఐదు గంటల వరకు ముగిసాయి. మంచిర్యాల కార్పొరేషన్ లో 60 డివిజన్లు, బెల్లంపల్లి 34 వార్డులు, చెన్నూరు పద్ధతి వార్డులు కేతనపల్లి 22 వార్డులు లక్షట్ పేట్ 15 వార్డు లు ఉన్నాయి.

# 17వ వార్డులో ముమ్మర ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎలమందలి నరసయ్య.

**సూర్యాపేట.** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎలమందలి నరసయ్య ముమ్మర ప్రచారం చేస్తూ గడప గడపకు వెళుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరిస్తూ, మీ అందరి ఆదరాభిమానాలతో నాకు కేటాయించిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను మున్సిపాలిటీకి పంపిస్తారని, వార్డు అభివృద్ధికి మన ప్రియతమ నాయకులు నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, మన స్థానిక శాసన సభ్యురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున మున్సిపల్ నుండి నిధులను తీసుకువచ్చి మన వార్డు అభివృద్ధికి నా వంతు కర్తవ్యం గా పాటుపడతానని, మీ యొక్క సహాయ సహకారాలు అందిస్తారని, నేను మన వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల యొక్క అవసరాలు తెలుసుకుంటూ, వార్డు ప్రజల కు ఏమేమి అవసరాలు ఉన్నవో సుదీర్ఘంగా సమీక్ష చేసి 17వ వార్డు లో గల ప్రజలకు అన్ని విధాలుగా సహకరిస్తూ, సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీ కాలవలు నిర్మాణం, అర్హులైన ప్రతి ఒక్కరికి అవసరం ఉన్న కొలది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉచిత కరెంటు పథకం, గ్యాస్ సబ్సిడీ పథకం, వికలాంగులకు, వయోవృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు రావటానికి ప్రయత్నం చేస్తానని, నన్ను మీ సహోదరుడిగా ఆశీర్వదించి మన వార్డు అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తారని, మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను ఆశీర్వదిస్తారని మీ తోపుట్టుగా మీకు పేరు పేరునా నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డులో గల స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళ సోదరీ, సోదరీమణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమలు

**వరంగల్** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల నిర్వహణలో భాగంగా ఈ నెల 11వ తేది బుధవారం రోజున జనగామ, ఘన్పూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట మున్సిపాలిటీలకు జరిగే ఎన్నికల సందర్భంగా పోలింగ్ జరిగే ప్రాంతాల్లో శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బి.ఎన్.ఎస్. ఎస్ సి. ఆర్. పిసి 163 ప్రకారం ప్రజలు ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులు గా చేరడం నిషేధించడం జరిగింది. ఈ నిషేధం రేపటి అనగా 10 తారీఖు ఉదయం 6 గంటల నుండి 11 తారీకు రాత్రి 8 గంటల వరకు అమలులో వుంటుందని. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.

## నిజాయితీకి నిలువునా అన్యాయం

**- కర్రీ శివ సుబ్బారావు దంపతుల కన్నీటి పర్యంతం.**

**- స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించుకుంటామన్న వార్డు ప్రజలు**



**సూర్యాపేట** కాంగ్రెస్ పార్టీ కోసం రాత్రింబవళ్లు కష్టపడితే, కనీస గుర్తింపు లేకుండా వేరే పార్టీ నుంచి వచ్చిన వ్యక్తికి టికెట్ ఇచ్చి తమను అవమానించారని 18వ వార్డు మాజీ కౌన్సిలర్ కర్రీ శివ సుబ్బారావు దంపతులు కన్నీటి పర్యంతమయ్యారు. ఆదివారం సిపిఐ సీనియర్ నాయకులు బద్దం భద్రారెడ్డితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్లు బీఆర్ఎస్ అరాచక పాలనలో అనేక ప్రలోభాలకు గురిచేసినా, ఎన్ని అవమానాలు ఎదురైనా కాంగ్రెస్ జెండాను వీడకుండా నిలబడిన తమకు, నేడు పార్టీ పెద్దలు వెన్నుపోటు పొడిచారని అన్నారు. ఏ సంబంధం లేని వ్యక్తికి గంటల వ్యవధిలో టికెట్ ఇచ్చి తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని వాపోయారు. అయితే, వార్డు ప్రజలు మాత్రం మేమున్నాం అంటూ భరోసా ఇచ్చారు. నిస్వార్థంగా సేవ చేసిన శివ సుబ్బారావును స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించుకుంటామని ఏకగ్రీవంగా తీర్మానించి మానవత్వాన్ని చాటుకున్నారు.కార్యకర్తల మనోభావాలను గౌరవించని పాలకులకు ఓటుతో బుద్ధి చెబుతామని, శివ సుబ్బారావును భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వారు ప్రతిజ్ఞ చేశారు. కన్నీటి పర్యాంతం అవుతున్న శివ సుబ్బారావు దంపతులను వార్డు ప్రజలు ఓదార్చారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు బద్దం భద్రారెడ్డి, గరినే కోటేశ్వరరావు, దానాల వెంకయ్య, కంబాల రంగ, శ్రీనివాస్ రెడ్డి, శివారెడ్డి, అఖిలేష్ రెడ్డి, బండారు భాస్కర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## 11న వేతనంతో కూడిన సెలవు

**- జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి** ఈ నెల 11న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని 3 మున్సిపాలిటీ లు, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి వాణిజ్య, దుకాణం, వ్యాపార సంస్థలలో పని చేసే కార్మికులకు, ప్రభు త్వ, ప్రైవేటు రంగాలలో పనిచేసే ఉద్యోగులు, సిబ్బందికి వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష సోమవారం తెలిపారు. దీనికి జిల్లాలోని దుకాణ, వాణిజ్య సంస్థల యజమాను లకు, వ్యాపార సంస్థల యజమానులు సహకరించాలని ఆయన తెలిపారు. ఎన్నికలు 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ జరిగే సమయంలో షిఫ్ట్ లో ఉన్న ఉద్యోగులకు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు సిబ్బందికి కూడా తప్పనిసరి గా వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ షాప్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 1988 చట్ట ప్రకారము యజమాను లు తప్పనిసరిగా మూసివేసి కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

**- 28వ వార్డు అభ్యర్థి పంజాల రాధాస్వామి**



**హుజురాబాద్** కేంద్రంలో బిజెపి అధికారంలో ఉందని, బిజెపి తోనే హుజురాబాద్ అభివృద్ధి సాధ్యమవుతుందని 28వ వార్డు అభ్యర్థి పంజాల రాధాస్వామి అన్నారు ఆదివారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులోని నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు ఇప్పించేందుకు కృషి చేస్తారని తెలిపారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, లేబర్ కార్డులు ఇప్పిస్తానని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా ఉచిత వైద్య సదుపాయం కల్పించేందుకు పాటుపడతానని అన్నారు. అర్హులైన వారందరికీ పింఛన్లు అందిస్తానని, వార్డులో కమిటీ వేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని పేర్కొన్నారు. డ్రైనేజీల పరిశుభ్రత, దోమల నివారణ చర్యలు చేపడతానని చెప్పారు. ఆయన వెంట 28వ వార్డు బిజెపి పార్టీ ఎన్నికల ఇంచార్జి సముద్రాల సంపత్, బిజెపి నాయకులు, వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

# బర్డ్ ఫ్లూపై ఆందోళన వద్దు..!

**రాయచోటి,** బర్డ్ ఫ్లూ పై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం అన్నమయ్య జిల్లాలోని పుంగనూరు ,మదనపల్లె జిల్లాలోని బర్డ్ ఫ్లూ సోకిన పలు కోళ్ల ఫారాలను పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు .కోళ్ల ఫారం యజమానులతో జిల్లా కలెక్టర్ వారి కష్టాలను బర్డ్ ఫ్లూ పై తీసుకుంటున్న చర్యలను ఈ బర్డ్ ఫ్లూ భవిష్యత్తులో రాకుండా పూర్తిస్థాయిలో నివారించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలో విపులంగా చర్చించారు .అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూబర్డ్ ఫ్లూ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తా మనీ హామీ ఇచ్చారు.అంతేకాకుండా మదనపల్లెలోబర్డ్ ఫ్లూ పై కంట్రోల్ రూమ్ ఏర్పాటు. చేశామని చెప్పారు.కోళ్ల నుండి మనుషులకు బర్డ్ ఫ్లూ సోకే అవకాశాలు దాదాపు శూన్య మనీ వివరించారు100 డిగ్రీలకు పైగా వేడి చేసిన మాంసంలో బర్డ్ ఫ్లూ వైరస్ ఉండదనితెలిపారు.అన్నమయ్య జిల్లాలోని పుంగనూరు నియోజకవర్గంలోని సదుం మండలంలోని రెండు కోళ్ల ఫారాలలో గుర్తించిన బర్డ్ ఫ్లూ పై ప్రజలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, బర్డ్ ఫ్లూ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సదుం మండలంలోని పుత్తవారిపల్లె, అమ్మగారి పల్లె గ్రామాలలోని రెండు కోళ్ల ఫారాలలో కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకిన నేపథ్యంలో కోళ్లను ఖననం చేయడానికి జిల్లా కలెక్టర్ పశు సంవర్ధక శాఖకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.సదుం మండలంలో గుర్తించిన బర్డ్ ఫ్లూ పై చర్యలు తీసుకునేందుకు పశుసంవర్ధక శాఖకు తగిన ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల సమన్వయంతో.సదుం మండలం నుండి ఇతర ప్రాంతాలకు కోళ్ల సరఫరా జరగకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు బర్డ్ ఫ్లూ పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. బర్డ్ ఫ్లూ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సదుం మండలం మినహా మిగతా ఏ మండలాలలో అసాధారణ కోళ్ళ మరణాలు సంభవించలేదని పేర్కొన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి కార్యాలయానికి ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ




సందర్భంగా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ మాట్లాడుతూ.అన్నమయ్య జిల్లా సదుం మండలం పుత్తవారిపల్లె, అమ్మగారి పల్లె, కంభం వారి పల్లె, గ్రామాలకు చెందిన ముగ్గురు రైతుల కోళ్ల ఫారాలలో అనూహ్యమైన సంఖ్యలో కోళ్ల మరణాలు సంభవించగా అప్రమత్తమైన పశుసంవర్ధక శాఖ మొదటి రెండు కోళ్ల ఫారాల నుండి చనిపోయిన కోళ్ల శాంపుల్స్ ను మధ్యప్రదేశ్ భోపాల్ లోని హై సెక్యూరిటీ ల్యాబ్ కు పంపగా చనిపోయిన కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకినట్లుగా నిర్ధారణ అయిందని పేర్కొన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో... పుత్తవారిపల్లె మరియు అమ్మగారి పల్లె గ్రామాలలోని రెండు కోళ్ల ఫారాల లోని కోళ్లను స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ద్వారా బ్లీచింగ్ పౌడర్ సున్నం లను ఉపయోగించి కోళ్లను ఖననం చేసినట్లుగా పేర్కొన్నారు. కంభం వారి పల్లె గ్రామంలోని కోళ్ల ఫారానికి చెందిన కోళ్ల శాంపిల్స్ యొక్క నివేదిక భోపాల్ నుండి రావాల్సి ఉందని నివేదిక వచ్చిన వెంటనే దానిపై తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ మరియు అన్నమయ్య జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. బర్డ్ ఫ్లూ పై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఆటోల ద్వారా టామ్ టామ్ వేయిస్తున్నామని పేర్కొన్నారు. కోళ్ల నుండి మనుషులకు బర్డ్ ఫ్లూ సోకే అవకాశాలు చాలా చాలా తక్కువ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నూరు డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతతో వేడి చేసిన చికెన్ ను తినడం వల్ల ఎటువంటి సమస్య ఉండదని ప్రజలు ఈ విషయంలో భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అమ్మగారిపల్లె పుత్తవారిపల్లె గ్రామాలలో కంట్రోల్ రూమ్ము ఏర్పాటు చేశామని, ప్రజలు ఎవరైనా కోళ్లలో అసాధారణ మరణాలు సంభవించడం గమనిస్తే వెంటనే 7013914401, (అమ్మవారి పల్లి), 9398262752, (పుత్తవారిపల్లె) నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలపవచ్చని పేర్కొన్నారు.

## అరవై ఏండ్లలో కాంగ్రెస్ చేసిన

# అభివృద్ధి ఏంటో ఆలోచించాలి

**- కాంగ్రెస్ ఎప్పుడు అధికారంలో ఉన్నా ప్రజలకు కష్టాలే - కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే మళ్లీ వసూళ్ల మొదలైతయ్**

**- బీఆర్ఎస్ హాయాంలో మంథని రూపురేఖలు మార్చినం - గొప్పగా ఆలోచించి బీఆర్ఎస్ అభ్యర్థులను ఆదరించాలి**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని** అరవై ఏండ్లలో మంథని పట్టణాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎమ్మెల్యేలు పాలించి చేసిన అభివృద్ధి ఏంటో ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బాగంగా చివరిరోజైన సోమవారం పట్టణంలోని 12వ వార్డుతో పాటు పలు వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లలో ఆయన మాట్లాడుతూ అరువై ఏండ్ల పాలనకు పదేళ్ల పాలనను బేరీజు వేసుకోవాలన్నారు. తాను ఎమ్మెల్యేగా తన భార్య మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఉన్న సమయంలో అభివృద్ధికి బాటలు వేసి మంథని పట్టణ రూపురేఖలు మార్చిన విషయం అందరికి తెలుసునన్నారు. ఓ వైపు పట్టణ అభివృద్ధి చేసుకుంటూనే మరోవైపు ప్రజలను కడుపులో పెట్టుకుని వారి కష్టాలు తీర్చామని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలో ఉన్నా ప్రజలకు కష్టాలు, కన్నీళ్లు తప్పలేదని, ప్రజలను హింసపెట్టి లూటీ చేశారన్నారు. రెండేళ్లుగా ఇక్కడ పెద్ద పదవిలో ఉంటున్న మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఏనాడు ఈ ప్రాంత అభివృద్ధి, మన పిల్లల భవిష్యత్ గురించి ఒక్కశాతం కూడా ఆలోచన చేయాలేదన్నారు. పరిశ్రమలు, ఇండస్ట్రీలు ఆయన చేతుల్లోనే ఉన్నా ఎవరికి ఉద్యోగాలు పెట్టించలేదని, ఇక్కడ వ్యాపారాలు పెంచేలా, కులవృత్తులను రక్షించేలా ఆలోచన చేయలేదన్నారు. కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే మళ్లీ వసూళ్ల మొదలుపెడుతారని, ప్రజలను రక్షించకుండా భక్షిస్తారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలకు రక్షణగా ఉండేది కేవలం బీఆర్ఎస్ పార్టీనేనన్న విషయాన్ని గుర్తించాలన్నారు. మున్సిపల్ పరిధిలోని 13వార్డులోని బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఆనాడు కేసీఆర్ నాయకత్వంలో తాము అభివృద్ధితో పాటు ప్రజలకు సేవ చేశామని, ఈనాడు అధికారంలో లేకపోయినా ప్రజల్లోనే ఉంటూ ప్రజల కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి విషయంలో ఏనాడు రాజీ పడలేదని, ఆనాడు రేణుకా ఎల్లమ్మ దేవాలయ ఆలయ అభివృద్ధి నుంచి మొదలుకుని గౌడ సంఘంకు ప్రయోజనం చేకూర్చేలా పని చేశామన్నారు. తాము రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి సంఘానికి ఆదాయం సమకూర్చేలా ఆలోచన చేస్తే అక్కడ అడ్డుగా బస్టాండ్ నిర్మించారని అన్నారు. పదవుల కోసం పార్టీలు మారే నాయకులను దరి చేర్చుకోవద్దని, అలాంటి వారితో ఎప్పుడూ ప్రమాదమే ఉంటుందన్నారు. వాళ్ల మన ఆకలి కష్టాలు పట్టించుకోరని, కేవలం పదవులు ఉంటే చాలు అనుకుంటారని అలాంటి వారికి ఓటు వేస్తే వృదా అవుతుందన్నారు. పట్టణ ప్రజలు గొప్పగా ఆలోచన చేసి ప్రజాస్వామ్యం కల్పించిన గొప్ప ఆయుధమైన ఓట్లు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 13వార్డుల పోలింగ్ కేంద్రాల వివరాలను వెల్లడించిన మంథని మున్సిపల్ కమిషనర్ ఎన్ మనోహార్

**మంథని** తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికల సందర్భంగా మంథని మున్సిపల్ పరిధిలోని 13 వార్డుల్లో బుధవారం రోజు నిర్వహించు మున్సిపల్ ఎన్నికలలో ఓటర్లు ఓట్లు వేసేందుకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంథని మున్సిపాలిటీ కమిషనర్,అసిస్టెంట్ ఎన్నికల అధికారి ఎన్ మనోహర్ తెలిపారు. ఒకటవ వార్డు పరిధిలోని దత్త గుడి, అయ్యప్ప గుడి ఏరియా, చైతన్యపురి కాలనీ, శ్రీపాద కాలనీ, 4. శ్రీరామ కాలనీ, ఎరుకలగూడెం (పార్ట్ - 1) వార్డుల వారికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైతన్య పురి కాలనిలో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశామని,రెండవ వార్డ్ పరిధిలోని ఎరుకలగూడెం,రాఘవుల నగర్, ముత్యాలమ్మవాడ,అంబేద్కర్ నగర్ (పార్ట్-2) వార్డుల వారికి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ( కాలేజీ గ్రౌండ్)లో, పోలింగ్ స్టేషన్ చేశామని,మూడో వార్డు పరిధిలోని బ్రిడ్జి రోడ్, అంబేద్కర్ నగర్ (పార్ట్ - 1),మంత్రివాడ వార్డులకు.ప్రభుత్వ జూనియర్ కళాశాల (కాలేజీ గ్రౌండ్)లో పోలింగ్ స్టేషన్ చేశామని తెలిపారు. నాలుగో వార్డు పరిధిలోని గంగాపురి (పార్ట్ -1),లైన్ గడ్డ వార్డులకు ప్రభుత్వ పాఠశాల గంగాపురి, మార్కెట్ కమిటీ కార్యాలయంలో పోలింగ్ స్టేషన్ చేశామని. ఐదో వార్డు పరిధిలోనిగొల్లగూడెం (పార్ట్ -1), గంగాపురి (పార్ట్-2),కూచిరాజ్ పల్లి,శ్రీరామ్ నగర్ వార్డులకు అంగన్వాడి పాటశాల గొల్లగూడెం, ప్రభుత్వ పాఠశాల కూచిరాజ్ పల్లిలో పోలింగ్ కేంద్రాలు చేశామని, ఆరో వార్డు పరిధిలోని దుబ్బగూడెం, తెనుగు గూడెం,గొల్ల గూడెం (పార్ట్ - 2),బోయిని పేట ఏరియా వార్డులకు ప్రభుత్వ ప్రాథమిక పాటశాల బోయిని పేటలో పోలింగ్ కేంద్రం చేశామని, ఏడవ వార్డు పరిధిలోని రావుల చెరువు కట్ట, వడ్ల వాడ,భగత్ నగర్,ఉస్మాస్ పుర వార్డు లకు సంబంధించి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వడ్లవాడలో పోలింగ్ కేంద్రాన్ని చేశామని ఆయన తెలిపారు. 8వ వార్డు పరిధిలోని మందాట (పార్ట్ - 1),పోచమ్మవాడ వార్డులకు సంబంధించి గురుకుల బాలుర ఉన్నత పాఠశాల మంథనిలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. 9వ వార్డుకు సంబంధించి తమ్మ చెరువు కట్ట,మందాట (పార్ట్-2),నడివీధి, బాలికల ప్రాథమిక పాటశాల ఏరియా, మహలక్ష్మి దేవాలయం ఏరియా వార్డుల కోసం బాలికల ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను చేశామని, పదవ వార్డు పరిధిలోని పద్మశాలి వాడ,సత్య సాయి నగర్,ఎరుకల గూడెం (పార్ట్ - 2),తమ్మ చెరువు కట్ట వార్డు ప్రజల కోసం జేబీఎస్ స్కూల్ పద్మశాలివాడలో పోలింగ్ కేంద్రం చేశామని,11వ వార్డు పరిధిలోని పెంజెరు కట్ట (పార్ట్- 2), ఎస్బిఐ బ్యాంక్ ఏరియ,గాంధిచాక్,మార్కెట్ ఏరియా,మసీద్ వాడ (పార్ట్- 1) భిక్షేశ్వర స్వామి దేవాలయ ఏరియా ప్రజల కోసం ప్రభుత్వ పాఠశాల మసీద్ వాడ లో కూలింగ్ కేంద్రాన్ని చేశామని. 12వ వార్డు పరిధిలోని గౌడ్స్



వాడ,వాగు గడ్డ,మసీద్ వాడ (పార్ట్ - 2),సివిల్ హాస్పిటల్ ఏరియా, దొంతులవాడ ప్రజల కోసం బాలికల ప్రాథమిక పాటశాలలో పోలింగ్ కేంద్రం చేశామని,13వ వార్డు పరిధిలోని పెంజెరు కట్ట పార్ట్ - 1సుభాష్ నగర్,భిక్షేశ్వర దేవాలయ ఏరియా (పార్ట్-2) ప్రజల కోసం బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డుల ఓటర్లు సంబందిత పోలింగ్ కేంద్రములో ఓట్లు వేయాలని మంథని మున్సిపాలిటీ కమిషనర్,అసిస్టెంట్ ఎన్నికల అధికారి ఎన్ మనోహర్ తెలిపారు.

# పదో వార్డులో పెంటరీ రాజు విజయం కాయం.

**పదో వార్డులో భారీ మెజారిటీతో గెలుపు.**

**11న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి.**

**మంథని మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తా ...**

**ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డులో కాంగ్రెస్ పార్టీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. మంథని మున్సిపాలిటీ అన్ని విధాల అభివృద్ధి చేసి తీరుతానని ఎన్నికల వేల హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 10 వార్డులో అందరిని పలకరిస్తూ ఆప్యాయంగా చిరునవ్వుతో మాట్లాడిన, శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి విశేషమైన మద్దతు లభిస్తున్నదని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడని, వార్డు అభివృద్ధి కోసం పాటుపడే నాయకుడిని ప్రజలు ఓటు ద్వారా ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు .అభివృద్ధిపై స్పష్టమైన హామీలుఈ సందర్భంగా శ్రీధర్ బాబు ప్రజలకు పలు అభివృద్ధి హామీలు ఇచ్చారు. తాగునీటి సాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని డ్రైనేజీ వ్యవస్థను మరింత మెరుగుపరుస్తామని రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. అలాగే, విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని వెల్లడించారు.కాంగ్రెస్ సంక్షేమ పథకాలపై ప్రజలకు విశ్వాసం ఏర్పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని ఆయన పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఎంతగానో ఉపయోగపడిందని శ్రీధర్ బాబు తెలియజేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పేద కుటుంబాలకు మేలు చేశాయని, అర్హులైన వారికి రేషన్ కార్డులు అందుతున్నాయని, సన్నబియ్యం పంపిణీ ప్రజలకు లాభం చేకూర్చిందని తెలిపారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఎంతగానో ఉపయోగపడిందని ఆయన కొనియాడారు. ఈ అన్ని అంశాలు కాంగ్రెస్ పార్టీ విజయానికి బలంగా చేకూరుతాయని కౌన్సిలర్ల గెలుపు కోసం బాసటగా నిలుస్తాయని ఆయన ప్రజలను కోరారు.

# లేబర్ కోడ్‌ల రద్దుకు

# ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెకు పిలుపు



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మె పోస్టర్‌ను సోమవారం విడుదల చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను దెబ్బతీస్తున్నాయని, ఇప్పటికే పోరాడి సాధించుకున్న చట్టాలను కాపాడుకోవాలని సంఘాలు పిలుపునిచ్చాయి. హమాలి, భవన నిర్మాణ, గ్రామపంచాయతీ, బీడి మహిళా కార్మికులు, ఉపాధి హామీ కూలీలు ,ఆశా వర్కర్లు, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులు తదితర రంగాల వారు సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఫిబ్రవరి 12న ఉదయం 9 గంటలకు అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గురజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు రామంచ అశోక్‌తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# మంథని మున్సిపల్ మూడో వార్డులో గెలుపు ఖాయం.

**గెలుపు దిశగా రాజు గౌడ్.ను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేయండి.**

**రాజు గౌడ్ ను గెలిపిస్తే మీ మూడో వార్డులో అభివృద్ధి చేసి చూపిస్తా**

**పుట్ట మధు ఆశీస్సులతో**





మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ ఎన్నికల్లో మూడో వార్డులో బరిలో ఉన్న అభ్యర్థిని ఒక్కసారి ఆదరించి ఆశీర్వదించి రాజు గౌడ్ గెలిపించండి. మంథని మున్సిపల్ లో మూడవ వార్డును ఆదర్శవార్డుగా తీర్చిదిద్దుతానని మీకు మాట ఇస్తున్నాను ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆశీస్సులతో ప్రజాసేవతో మీ ముందుకు వస్తున్నానని మీ ఆశీర్వాదం నాకు కావాలని ఒక్కసారి నన్ను ఆశీర్వదించి మీ కొడుకుగా స్నేహితునిగా మీ అన్నగా మీ తమ్మునిగా మీ ముందుకు వస్తున్నాను కారు గుర్తుపై ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపిస్తే మీకు సేవకుడిగా పని చేస్తానని హామీ ఇస్తున్నాను.

# వైసీపీ హయాంలో రాజకీయ పలుకుబడితో

# తండ్రి చేసిన మోసంపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు

**రీ సర్వేలో భూమి మాయం.. న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి**

**రెవెన్యూ అధికారుల నిర్వాకం..రికార్డుల్లో ఒక సర్వే నంబర్, ఆన్‌లైన్‌లో మరొకటి**

**అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు**

**ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఏపీ బయోడైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్**



మంగళగిరి (ప్రశ్న న్యూస్) తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు అర్జీలు సమర్పించిన వారి వివరాలు నంద్యాల జిల్లా ఆత్మకూరుకు చెందిన రవికుమార్ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రాజకీయ బలాన్ని వాడుకుని తమ ఇంటి, పొలం, హౌస్ ట్యాక్స్ ను అన్యాయంగా తమ తండ్రి అగ్గిరాముడు పేరుతో రిజిస్టర్ చేయించుకున్నాడు. గుంటూరు జిల్లా తాడికొండకు చెందిన వనజ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో మండల కార్యాలయం ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ కాలనీ ప్లాట్ నెం.11 ను 27-08-2018న చట్టబద్ధంగా కొనుగోలు చేసుకున్నాను. ఈ స్థలానికి సంబంధించిన అన్ని రికార్డులు, తహసీల్దార్ సర్టిఫికెట్ (28-01-2019), హౌసింగ్ లోన్ ఉన్నాయి. అయితే ఇటీవల కె. శ్రీకాంత్ అనే వ్యక్తి తన స్థలంపై హక్కు ఉందంటూ తనను దుర్భాషలాడి బెదిరించి ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నాడు. హద్దులు చెరిపేసి పనివారిని బెదిరిస్తున్నాడు. తాను ఒంటరి మహిళనని తెలుసుకొని వేధిస్తున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఏపీ బయోడైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ పలువురు నుంచి అర్జీలు స్వీకరించారు.

# మంత్రులు, కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

- **వేసవిలో నీటి ఎద్దడి ఉండకూడదు ముందస్తు చర్యలు తీసుకోవాలి**
- **హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు వస్తే కలెక్టర్లు, మంత్రులదే బాధ్యత**
- **పోషకాహారం పెంచేలా పాఠశాలలు, అంగన్వాడీల్లో మధ్యాహ్న భోజనం**
- **త్వరలో పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ**
- **విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా చర్యలు తీసుకోవాలి**
- **గత పాలకుల తప్పిదాల వల్ల అధిక వడ్డీలు చెల్లిస్తున్నాం**
- **మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో సీఎం చంద్రబాబు**



అమరావతి (ప్రశ్న న్యూస్) మంత్రులు, కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, పాలసీల అమలు క్షేత్రస్థాయిలో ఎలా జరుగుతుందోననే అంశంపై ప్రత్యక్షంగా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. పైస్థాయిలో ఎన్ని నిర్ణయాలు తీసుకున్నా క్షేత్ర స్థాయిలో పాలసీలు అమలుకానప్పుడు ఫలితం ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. వారి వారి శాఖల పనితీరు ఎలా ఉందన్న అంశంపై పరిశీలించడానికి తరుచూ ఫీల్డ్ విజిట్స్ చేపట్టాలని సీఎం సూచించారు. వివిధ వర్గాల ప్రజలతో అధికారులు తరుచూ మాట్లాడుతూ ఉంటే చాలా సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయని ముఖ్యమంత్రి చెప్పారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఐదవ బ్లాకులో జరిగిన మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ అంశాలపై ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ,ప్రతీ ఐదేళ్లకూ జీఎస్డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలి. తలసరి ఆదాయం ప్రజల జీవన ప్రమాణాలకు ప్రతీకగా నిలుస్తుంది. కీ-పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల విషయంలో జాగ్రత్తగా అంచనాలు వేయాలి. క్షేత్రస్థాయి నుంచి తీసుకునే సమాచారం ఒకటికి రెండుసార్లు పరిశీలన చేసుకోవాలి. పీ4 అనేది రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తగ్గించే ప్రత్యేక కార్యక్రమం. మార్గదర్శులు బంగారు మిత్రలను నియమించుకోవాలి... వారి ద్వారా ఆయా పేద కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలి. గత పాలకులు చేసిన అప్పుల కారణంగా 14 శాతం వడ్డీ చెల్లిస్తున్నాం. ఏపీ క్రెడిట్ రేటింగ్ పెంచుకుని వడ్డీ తగ్గించుకునేలా రుణాల రీషెడ్యూలు చేస్తున్నాం. 2019-24 మధ్య ఆర్థిక క్రమశిక్షణ దెబ్బతీశారు. జీతాలు కూడా మొదటి తేదీకి ఇవ్వలేని పరిస్థితి ఉండేది. ఇప్పుడు జీతాల చెల్లింపులను గాడిలో పెట్టాం... సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నాం. అన్ని రకాలుగా వెనుకబడి ఉన్న కొన్ని జిల్లాల్లో అద్భుతమైన అభివృద్ధి జరుగుతోంది. అలాగే భవిష్యత్తులో ఆ జిల్లాలు లైమ్ లైట్లోకి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. అల్లూరి జిల్లా లంబసింగిలో కుంకుమ పువ్వు ఉత్పత్తికి అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇప్పటి వరకు కశ్మీర్ లో మాత్రమే కుంకుమ పువ్వు ఉత్పత్తి జరుగుతోంది. అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా ఏలూరు సమీపంలో కోకో సిటీ కూడా ఏర్పాటు అవుతుంది. కాఫీ సాగు పెంచటంతో పాటు అరకు కాఫీ బ్రాండ్ ప్రమోట్ చేస్తున్నాం.. ఇది మరింతగా పెరగాలి"అని సీఎం చంద్రబాబు వివరించారు.

## నార్మల్ డెలివరీలు పెరిగేలా అవగాహన కల్పించండి

"సంజీవని ద్వారా జూలై 2026 నాటికి 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్ చేయాలి. 5 లక్షల మంది హాస్టల్ విద్యార్థుల స్క్రీనింగ్ చేపట్టాలి. 12వ తరగతి వరకూ ఉన్న 70 లక్షల మంది విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్స్ కూడా తయారు చేయాలి. కేర్ అండ్ గ్రో ద్వారా మాతా శిశు ఆరోగ్యం, పెరుగుదలను నమోదు చేయాలి. పౌష్టికాహారం అందించటంతో పాటు అవసరమైన సప్లిమెంట్స్ అందించేలా చర్యలు. అవిశ, మునగ, రకరకాల ఆకు కూరల్లో పౌష్టికాహారం లభిస్తుంది. పూర్వ కాలంలో మనం రోజూ తినే ఆహారంలోనే పోషకాహారాలు ఉండేవి. రాను రాను వాటిని ఆహారంగా తీసుకోవడం మానేయడం వల్లనే సమస్యలు వస్తున్నాయి. మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీలలోనూ పౌష్టికాహారాన్ని అందించేలా కార్యాచరణ ఉండాలి. వీలుంటే అన్న క్యాంటీన్లల్లో కూడా పౌష్టికాహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలి. ఇక డెలివరిల విషయంలో నార్మల్ డెలివరీలు పెరిగేలా చూడాలి... సీజేరియన్ ఆపరేషన్లు తగ్గాలి. ఈ మేరకు అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. వచ్చే ఏడాది ఎయిడ్స్ ఫ్రీ ఏపీగా డిక్లేర్ చేస్తాం. ఫ్యామిలీ కార్డు బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా జూన్ నాటికి సమగ్రమైన ఓ కార్డు జారీ చేస్తాం. మార్చి నాటికి పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. జనాభా విషయంలో చాలా దేశాల్లో వృద్ధుల సంఖ్య బాగా పెరిగిపోయింది. యూరోప్ లోని దాదాపు 20 దేశాల్లో ఏజింగ్ సమస్యతో.. ఒంటరిగా తయారైంది. సామాజిక వేడుకలే లేవు" అని ముఖ్యమంత్రి చెప్పారు.

# అప్పాజీపల్లి గ్రామంలో సర్పంచ్

# నాయిని వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసభ



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండల పరిధిలోని అప్పాజిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది గ్రామ సమక్షంలో తీర్మానించబడిన అంశాలు1. బాల్య వివాహాల నిరోధం మా గ్రామంలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని నిర్ణయించడమైనది. 18 ఏళ్ల లోపు బాలికలకు, 21 ఏళ్ల లోపు బాలురకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని గ్రామస్తులకు అవగాహన కల్పించాలి. వివాహం చేసేవారు మరియు దానికి సహకరించే వారు (పురోహితులు, ఫోటోగ్రాఫర్లు, క్యాటరింగ్ వారు) శిక్షార్హులని నోటీసులు జారీ చేయాలి. 2. కోతుల బెడద నివారణ గ్రామంలో కోతుల వల్ల పంటలు మరియు ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని నివారించడానికి తక్షణ చర్యలు చేపట్టాలి. అటవీ శాఖ అధికారుల అనుమతితో కోతులను పట్టుకుని దూరంగా ఉన్న అటవీ ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తీర్మానించడమైనది.3. మద్యపాన నిషేధం/నిరోధంగ్రామ పొలిమేరల్లో బెల్ట్ షాపులను మరియు అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా నిషేధించాలని సభ నిర్ణయించింది. మద్యపానం వల్ల కలిగే అనర్థాలపై యువతకు అవగాహన సదస్సులు నిర్వహించాలి. 4. మహిళా భవన నిర్మాణం మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్.హెచ్.జి) సమావేశాల కోసం, శిక్షణ తరగతుల కోసం గ్రామంలో ఒక శాశ్వత మహిళా భవనం నిర్మించాలని తీర్మానించడమైనది.దీని కోసం తగిన స్థలాన్ని కేటాయించి, పంచాయతీ నిధులు లేదా ప్రభుత్వ గ్రాంటుల ద్వారా నిధులు సమీకరించాలని నిర్ణయించారు.5. మా ఊరు - నా వారసత్వం కేంద్ర ప్రభుత్వ "మేరా గావ్ మేరీ ధరోహర్" (వీ+వీణ) పథకం కింద మన గ్రామ చరిత్ర, సంప్రదాయాలు, కట్టడాలు మరియు కళలను డిజిటల్ రూపంలో భద్రపరచాలని నిర్ణయించడమైనది. గ్రామంలోని పురాతన ఆలయాలు, చారిత్రక ప్రాధాన్యత ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటిని అభివృద్ధి చేయాలని తీర్మానించారు6. సెగ్రిగేషన్ షెడ్ మార్పు - మైనింగ్ ప్రభావం ప్రస్తుతం ఉన్న చెత్త శుద్ధి కేంద్రం సమీపంలో మైనింగ్ కార్యకలాపాలు జరుగుతుండటం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి.కావున, పాత సెగ్రిగేషన్ షెడ్‌ను అక్కడి నుండి తొలగించాలని నిర్ణయించడమైనది.మైనింగ్ ప్రభావిత ప్రాంతానికి దూరంగా, గ్రామానికి అనువైన వేరొక చోట కొత్త షెడ్ నిర్మించాలని ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.ఇట్టి గ్రామ సభ నకు గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ఉప సర్పంచ్ చలం నర్సింలు , వార్డు మెంబర్లు సదల నర్సింలు, కన్నె బోయిన శేఖరయ్య, రామాంజశీ, మానేపల్లి సావిత్రి, కాదురి సుశీల , పంచాయతీ సెక్రటరీ ఫణీంద్ర కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ సత్య నారాయణ , చీ+టూ నవనీత , జశీ అశోక్, గ్రామ మహిళ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాలి ఉంది కబ్జా చెయ్.. కబ్జా చేసినా దాన్ని అమ్ముకో

**ఇది గత పాలకుల పద్ధతి**





ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గత 1994లో 2000సం.లో నిరుపేదలను గుర్తించి ప్లాట్లు ఇవ్వడం జరిగింది. అక్కడ లబ్ధిదారులు తమ శక్తి కోలది ఇల్లు కట్టుకున్నారు. పూర్తిగా ఏ రూపాయి లేని వారు అలాగే కట్టుకోలేక ప్లాట్లు ఇలా తయారు అయిపోయింది. గుర్తుపట్టలేని స్థితిలోకి వచ్చింది వాటిని కబ్జాదారులు కన్నేసి కబ్జ చేయడం దాన్ని అమ్ముకోవడం వారి నిత్య పద్ధతిగా తయారైపోయింది. నిరుపేదల ఇండ్ల, ప్లాట్లు అమ్ముకోవడం జరుగుతుంది. కోట్ల రూపాయలు సంపాదించుకున్నారు. ఇదివరకు ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క అంటూ ధర్పల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం ముందుకు సాగుతుంది. దాంట్లో భాగంగా ధర్పల్లి గ్రామ సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వార్డు మెంబర్లు కలిసి ఎన్టీఆర్ కాలనీలో పర్యటించారు. వారి పర్యటనలో ఆశ్చర్యకరమైన విషయాలు కనిపించినవి అంతే కాకుండా ఒక ప్లాటు ఇల్లు ఉన్నవారు ఆక్రమించి మా పిల్లలు ఉన్నారు. అంటూ ఒక వాదన తీసుకొస్తున్నారు. మరి కొన్నారో కబ్జా చేసింద్రు వారి మాటలను తెలుస్తుంది ఏది ఏమైనా ఆక్రమించిన ప్లాట్లను గుర్తించాలని ధర్పల్లి ఎమ్మార్వో శాంత కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అది త్వరలో సర్వే నిర్వహించి నిజమైన లబ్దరులను గుర్తించాలి కాళీ ఉన్న ప్లాట్లను నిరుపేదలకు ఇవ్వాలని ఉద్దేశం కొద్దీ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ధర్పల్లి సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి గ్రామ సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, వార్డ్ మెంబర్లు వినయ్, శ్రావణ్, ప్రశాంత్, విజయ, అబ్దుల్ మజీద్, రాజు, సెక్రెటరీ శ్రీనివాస్, చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికుల వ్యాక్సినేషన్

## టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్




నంద్యాల(ప్రశ్న న్యూస్) నంద్యాల పట్టణంలోని నేషనల్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సోమవారం హజ్-2026 యాత్రికుల కోసం ప్రత్యేక వైద్య పరీక్షలు వ్యాక్సినేషన్ క్యాంప్ నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి హజ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు , నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్. ఇంతియాజ్ అహ్మద్ అధ్యక్షత వహించారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా టీడీపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై, యాత్రికులకు ఉద్దేశించిన వ్యాక్సినేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా హజ్ యాత్రికులను ఉద్దేశించి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ హజ్ యాత్ర అనేది జీవితంలో ఒక పవిత్రమైన ఘట్టమని, యాత్రికులందరూ సౌదీ అరేబియాలో అత్యంత క్రమశిక్షణతో ఆరోగ్యంగా యాత్రను పూర్తి చేయాలని ఆయన కోరారు. అంతర్జాతీయ ఆరోగ్య నిబంధనల ప్రకారం వ్యాక్సినేషన్ తీసుకోవడం తప్పనిసరి అని, ఇది యాత్రికుల రక్షణ కోసమేనని ఆయన వివరించారు. ఈ దిశగా హజ్ కమిటీ చేస్తున్న కృషిని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని, హజ్ యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విమాన ప్రయాణం నుంచి బస వరకు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్, హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షేక్ మహమ్మద్ గౌస్ పీర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ సి. సుదర్శన్ బాబు, ప్రసన్న లక్ష్మి, నేషనల్ కాలేజీల సెక్రటరి రఫీ అహ్మద్, మౌలానా అబ్దుల్ హాదీ, మౌలానా మహబూబ్ బాషా, హాఫిజ్ షరీఫ్, షబ్బీర్, రఫీ హజ్ కమిటీ ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వ దోపిడీపై ఎమ్మెల్సీ ఇసాక్ బాషా ఆగ్రహం



నంద్యాల (ప్రశ్న న్యూస్) గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం చిన్న కాకాని గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో అంజుమన్ ఎ ఇస్లామియా సంస్థకు చెందిన 71 ఎకరాల 57 సెంట్ల భూమిని స్వాధీనం చేసుకోవడాన్ని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా తీవ్రంగా ఖండించి, నంద్యాల్లో జరిగిని స్పందన కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలోని చిన్న కాకాని గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో గుంటూరు అంజుమన్ ఎ ఇస్లామియా సంస్థకు చెందిన 71 ఎకరాల 57 సెంట్ల భూమిని స్వాధీనం చేసుకోవడం పూర్తిగా అన్యాయమని తీవ్రంగా ఖండించారు. ఈ తరహా చర్యలు కొనసాగితే రాబోయే రోజుల్లో వక్ఫ్ భూములు, క్రిస్టియన్ మైనారిటీలకు చెందిన స్థలాలు, ఇతర మతాలకు సంబంధించిన ఆస్తులు కూడా దోపిడీకి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ అన్యాయ స్వాధీనాలను పూర్తిగా వెనక్కి తీసుకుంటామని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా ధీమాగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల్ మున్సిపల్ చైర్పర్సన్ మబున్నీసా, వైయెస్సార్సీపీ నంద్యాల్ జిల్లా ఉపాధ్యక్షులు దాల్మిల్ అమీర్, జిల్లా వైఎస్సార్సీపీ మేధావుల సంఘం అధ్యక్షులు రసూల్ ఆజాద్, వైయెస్సార్సీపీ నాయకులు గన్నీ కరీం, వైయెస్సార్సీపీ కౌన్సిలర్లు ఆరిఫ్, కలాం, బాసిద్, వైయెస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొండవీడు ఉత్సవాల్లో 'అమ్మ పేరిట మొక్క' కార్యక్రమం నిర్వహించిన సీబీసీ

## వందేమాతరం ఫోటో ప్రదర్శనను సందర్శించిన కందుల దుర్గేష్, రాష్ట్ర ఉన్నతాధికారులు



నర్సరావుపేట (ప్రశ్న న్యూస్) కొండవీడు ఉత్సవాల సందర్భంగా కేంద్ర సమాచార బ్యూరో (సీబీసీ) ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ వరాహ నరసింహ స్వామి దేవస్థాన ప్రాంగణంలో 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కొండవీడు కోటలోని చారిత్రక 13వ శతాబ్దానికి చెందిన ఆలయ పూజాదికావసరాలను దృష్టిలో ఉంచుకుని, సీబీసీ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్. రమేష్ చంద్ర ఆలయ అర్చకులకు సలహా మేరకు ప్రత్యేక రకాల మొక్కలను నాటారు. కొండవీడు ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కేంద్ర సమాచార బ్యూరో ఏర్పాటు చేసిన 'వందేమాతరం 150 సంవత్సరాలు' ఫోటో ప్రదర్శనను సందర్శించారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణ తేజ, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, పల్నాడు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, నరసరావుపేట ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద్ బాబు, గవర్నమెంట్ విప్ జి.వి. ఆంజనేయులు, జాయింట్ కలెక్టర్ సంజన సింహ కూడా వందేమాతరం చిత్ర ప్రదర్శనను సందర్శించిన వారిలో వున్నారు.

# ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా పాలన

- అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే రాష్ట్రాభివృద్ధి
- కాలం చెల్లిన చట్టాలను మార్చుకుందాం
- సంక్షేమంతోనే అసమానతలు తగ్గుతాయి
- గత ప్రభుత్వంలో హెలీప్యాడ్ కోసం భూమి ఇవ్వలేదని 22ఏలో పెట్టేశారు
- ప్రపంచంతో పోటీ పడాలంటే.. ప్రపంచస్థాయి ప్రమాణాలు ఉండాల్సిందే
- టెక్నాలజీతో అవకాశాలను అందిపుచ్చుకునేలా ప్రణాళికలు
- సమిష్టి కృషితో లాభాల బాటలో విశాఖ స్టీల్ ప్లాంట్
- మంత్రుల, కార్యదర్శుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు




అమరావతి (ప్రశ్న న్యూస్) అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందినట్టుగా భావించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని వాటిని నిబద్ధతతో క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంటుందన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఐదవ బ్లాకులో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జీఎస్డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల్లో భాగంగా పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలపై చర్చించారు. 2026-27లో కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఇక రియల్ టైమ్ గవర్నెన్సులో భాగంగా అవేర్, డేటా లేక్ సహా పాలనలో ఏఐ టూల్స్ ఇతర సాంకేతికత వినియోగంపై సమావేశంలో ప్రస్తావించారు. నైపుణ్యాభివృద్ధి, వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రప్రెన్యూయర్ విధానం అమలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సహా రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను నెల వారీగా సమీక్షించుకోవాలి, క్షేత్రస్థాయిలో పనుల్ని బేరీజు వేసుకోవాలి. ప్రతీ నెలా 2 సార్లు కేబినెట్ సమావేశాలు, ఎస్ఐపీబీ ద్వారా ప్రాజెక్టులకు ఆమోదం ఇస్తున్నాం. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఇంఛార్జ్ మంత్రులు కూడా అదే వేగంతో పనులు జరిగేలా చూడాలి. గత 19 నెలల్లో ఏపీలో చేపట్టిన కార్యక్రమాలు, టెక్నాలజీ సహా ఏఐ అప్లికేషన్ల వినియోగం ఎలా జరుగుతుందో అంచనా వేసుకోవాలి. ప్రతీ మూడు నెలలకోసారి ప్రభుత్వ ప్రగతి పనుల పురోగతిపై బేరీజు వేస్తున్నాం. ఇలా ఎప్పటికప్పుడు బేరీజు వేసుకోవడంతో నిర్దేశించుకున్న లక్ష్యాలను ఏమేరకు చేరుకున్నామన్నదానిపై స్పష్టతతో ఉంటున్నాం. గడచిన 19 నెలల్లో అగాథం, అంధకారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేశాం. వ్యవస్థలను తిరిగి గాడిన పెట్టగలిగాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. తల్లికి వందనం ద్వారా రూ.10 వేల కోట్ల తల్లుల ఖాతాల్లో వేశాం. స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మొబిలిటి పెరిగింది , 4.29 కోట్ల మేర ఉచిత ప్రయాణాలు ఇప్పటి వరకూ జరిగాయి. ప్రస్తుతం ఉన్న బస్సులతోనే ఆక్యుపెన్సీ పెరిగింది. అన్నదాత సుఖీభవ ద్వారా రూ. 6,310 కోట్ల ఆర్థిక సహకారం అందించాం. రాయలసీమలో హార్టి కల్చర్ హబ్, కోస్తాలో ఆక్వా కల్చర్ పెంచేలా చర్యలు చేపట్టాం. రైతు ఆత్మహత్యలనేవి జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటే, వాటిని అధ్యయనం చేసి రైతులను ఆదుకుంటున్నాం. దీపం 2.0 ద్వారా 4 విడతల్లో 3.64 కోట్ల గ్యాస్ సిలెండర్లు ఇప్పటి వరకూ ఇచ్చాం. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా రూ.58 వేల కోట్ల మేర ఆర్థిక చేయూత అందించాం. సంక్షేమ పథకాలు అవసరమా...? అనే చర్చ సరికాదు, పేదలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలు అవసరమే"అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

# కిష్టాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) కుల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో సోమవారం నాడు యాదవ్ సంగం ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు మరియు స్వామివారికి బండ్ల, బోనాలు సమర్పించారు శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలు భక్తులు పాల్గొని వారి మొక్కులను చెల్లించుకున్నారు, బండ్ల ఊరేగింపు కార్యక్రమం డిజె సప్పులతో ఆటపాటలతో యువకుల కేరింతలతో పోతరాజుల విన్యాసాలను ఆకట్టుకునేలా కనబరిచారు మరియు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శ్రీ మల్లికార్జున జాతరను ఘనంగా నిర్వహిస్తున్నామని యాదవ సంఘం సభ్యులు తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ జాతరను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరుగుతుందని యాదవ సంఘ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో మరో కొత్త రాజకీయ పార్టీ శ్రీకారం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త పార్టీ ఆవిర్భవించనుంది. ఇప్పటికే ఉన్న ప్రధాన పార్టీలపై ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి, నేపథ్యంలో కొత్త ఆలోచనలు, ప్రత్యామ్నాయ రాజకీయ నినాదంతో ఈ పార్టీ రంగ ప్రవేశం చేయనున్నట్లు సమాచారం. ప్రజా సమస్యలే అజెండాగా ముఖ్యంగా ఉద్యమకారులు, యువత, మధ్యతరగతి, రైతులు, ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారిస్తూ కొత్త పార్టీ కార్యాచరణను రూపొందిస్తున్నట్లు తెలిసింది. అవినీతి రహిత పాలన పారదర్శకత, స్థానిక సమస్యలకు ప్రాధాన్యం, అనే అంశాలను ప్రధాన నినాదాలుగా ముందుకు తీసుకెళ్లాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది. త్వరలో పార్టీ పేరు జెండా, ఎజెండా, సిద్ధాంతాలతో పాటు అధికారిక ప్రకటన చేయనున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లాల వారీగా సమావేశాలు, ప్రజా చర్చలు నిర్వహించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కొత్త పార్టీ రాజకీయ సమీకరణలపై ఎంతవరకు ప్రభావం చూపుతోందోనని ఇతర పార్టీలలో ఆసక్తికరం పెరిగింది.

# ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ,కౌంటింగ్

## - తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అసిస్టెంట్ ఎలక్షన్ కమిషన్ ఎం .మకరందు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధన అనుసరించే మున్సిపల్ పోలింగ్ ,కౌంటింగ్ లను నిర్వహించాలని ఎన్నికల సంఘం అసిస్టెంట్ ఎలక్షన్ కమిషన్ మకరందం అన్నారు. సోమవారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను, రిసెప్షన్,కౌంటింగ్ కేంద్రాలతో పాటు తూప్రాన్ పట్టణం బాలికల ఉన్నత పాఠశాలలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా తెలంగాణ అసిస్టెంట్ ఎలక్షన్ కమిషన్ మకరందు మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నియమాలను పాటించి మున్సిపల్ పోలింగ్, కౌంటింగ్ లతో పాటు ఎన్నికలు ప్రశాంతంగా జరగాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అసిస్టెంట్ ఎలక్షన్ కమిషనర్ మకరందుకు జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్,అదనపు ఎన్నికల అధికారి నగేష్ లు పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సరళి పై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయచంద్ర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ,డీఎస్పీ, సి ఐ, ఎస్ ఐ, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడలో ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## - సెక్షన్ 163 అమలు

## - వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపాలిటీ రెండో సాధారణ ఎన్నికలు ఫిబ్రవరి 11న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటన మేరకు ప్రజా భద్రతల దృష్ట్యా మున్సిపల్ పరిధిలో భారతీయ నాగరిక సురక్షా సంహిత--2023లోని సెక్షన్ 163 అమలులో ఉందన్నారు. ఫిబ్రవరి 9 సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ ముగిసే వరకు ఐదుగురికిపైగా గుంపులు, ఆయుధాలు, లౌడ్స్పీకర్లు, ర్యాలీలు, సభలపై నిషేధం ఉంటుందని స్పష్టం చేశారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలు, పోలింగ్ కేంద్రాల వద్ద ప్రచారం, నిశ్శబ్ద కాలంలో ఎలాంటి ప్రచార కార్యక్రమాలూ నిషేధితమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొంటూ ప్రజలు సహకరించాలని కోరారు.

# ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారానికి అధికారులు చర్య తీసుకోవాలి: మేయర్ కోవెలమూడి రవీంద్ర




గుంటూరు(ప్రశ్న న్యూస్) నగరపాలక సంస్థలో ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ ప్రజలు అందించే ఫిర్యాదులను శాశ్వత పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో జరిగిన పిజిఆర్ఎస్ ద్వారా అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి అర్జీలను తీసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. వార్డ్ సచివాలయ స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను అక్కడే పరిష్కరించేలా నోడల్ అధికారులు, విభాగాధిపతులు పర్యవేక్షణ చేయాలనన్నారు.

ప్రధానంగా త్రాగునీరు, పారిశుద్యం, ఆక్రమణలు వంటి సమస్యల సత్వర పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి అర్జీని ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చేస్తామనే భరోసా ప్రజలకు కల్పించాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 58 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 18, ఇంజినీరింగ్ విభాగం 16, రెవెన్యూ విభాగం 15, ప్రజారోగ్య విభాగం 3, ఉపా సెల్ 3, అకౌంట్స్ విభాగానికి సంబందించి 3 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నారాయణ, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

# మరో ఇంట్రెస్టింగ్ స్టోరీతో..

## ఆది సాయికుమార్ హార్రర్ థ్రిల్లర్ 'జంగిల్'




రీసెంట్‌గా శంబాల సినిమాతో గ్రాండ్ సక్సెస్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ ఆది సాయికుమార్ ఈ మూవీ సక్సెస్ ఎంజాయ్ చేస్తున్న ఆది సాయికుమార్ ఇక మరో ఇంట్రెస్టింగ్ స్టోరీతో ఆడియెన్స్‌ను కట్టిపడేసేందుకు రెడీ అవుతున్నాడు.ఆదిసాయి కుమార్ హీరోగా నటిస్తోన్న చిత్రం జంగిల్ . వేదిక హీరోయిన్‌గా నటిస్తోంది. కార్తీక్ -విఘ్నేశ్ డైరెక్షన్‌లో హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో రాబోతున్న ఈ మూవీ తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కుతుంది. ఈ చిత్రాన్ని ఫ్రైడే పిక్చర్స్ బ్యానర్‌పై రాఘవ రెడ్డి తెలుగులో రిలీజ్ చేయనున్నారు. జంగిల్ థియాట్రికల్, శాటిలైట్, డిజిటల్ రైట్స్ సహా అన్ని రైట్స్‌ను ఫ్రైడే పిక్చర్స్ సొంతం చేసుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రాన్ని త్వరలోనే రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఆదిసాయికుమార్ ఇదివరకెన్నడూ కనిపించని డిఫరెంట్ రోల్‌లో కనిపించబోతున్నాడట. హార్రర్, సస్పెన్స్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సాగే ఈ చిత్రంలో వేదిక పాత్ర హైలెట్‌గా ఉండబోతుందని.. త్వరలోనే జంగిల్ ఫస్ట్ లుక్, ట్రైలర్‌ను లాంచ్ చేయనున్నట్టు మేకర్స్ వెల్లడించారు.

# ధనుష్‌తో ప్రేమాయణం

## మృణాల్ ఠాకూర్‌పై మరో హీరో పూల వర్షం..!



బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ ఈ మధ్య కాలంలో డేటింగ్, పెళ్లి రూమర్లతో హాట్ టాపిక్‌గా నిలుస్తూ ఉండడం మనం చూస్తూ ఉన్నాం. ఈ రూమర్స్ మధ్య బాలీవుడ్ హీరో చేసిన పని హాట్ టాపిక్‌గా మారింది. యంగ్ హీరో సిద్ధాంత్ చతుర్వేది మృణాల్‌పై పూల వర్షం కురిపించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. మృణాల్ ఠాకూర్, సిద్ధాంత్ చతుర్వేది కలిసి నటించిన తాజా చిత్రం 'దో దీవానే షెహర్ మే' ప్రమోషన్లలో భాగంగా ఈ జంట ఒక ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవెంట్ వేదిక బయట ఫొటోగ్రాఫర్లతో మాట్లాడుతున్న మృణాల్‌పై సిద్ధాంత్ గొడుగులో నింపుకుని తెచ్చిన పూలతో అకస్మాత్తుగా పూల వర్షం కురిపించాడు. దీనికి మృణాల్ ఇచ్చిన స్మైల్ రియాక్షన్ నెటిజన్లను ఆకట్టుకుంది.అక్కడితో ఆగని సిద్ధాంత్, అదే ప్రమోషనల్ ఈవెంట్ స్టేజ్‌పైనా మరోసారి మృణాల్‌పై పూలు చల్లాడు. ఈ రెండు ఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్



మీడియాలో చక్కర్లు కొడుతుండటంతో వీరిద్దరి మధ్య ఏదైనా ప్రత్యేక బంధం ఉందా అనే చర్చలు మొదలయ్యాయి. అభిమానులు, నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్లు చేస్తూ ఊహాగానాలు పెంచుతున్నారు. మరోవైపు మృణాల్ ఠాకూర్ తమిళ స్టార్ హీరో ధనుష్‌తో డేటింగ్‌లో ఉందనే వార్తలు కూడా కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఫిబ్రవరి 14న వీరిద్దరి పెళ్లి జరుగుతుందనే రూమర్లు వచ్చినప్పటికీ మృణాల్ టీమ్ వాటిని ఖండించింది.

అవి కేవలం పుకార్లేనని స్పష్టం చేసింది. అయినప్పటికీ ఈ డేటింగ్ వార్తలు మాత్రం పూర్తిగా చల్లారలేదు.సిద్ధాంత్‌తో మృణాల్ తరచుగా కలిసి కనిపించడం కూడా కొత్త చర్చలకు దారితీస్తోంది. అయితే వీరిద్దరూ కలిసి సినిమా చేస్తున్న కారణంగా ప్రమోషన్లలో భాగంగానే కలుస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. కానీ ప్రమోషన్‌లకు అతీతంగా కూడా కలిసి కనిపించారనే వార్తలు రావడంతో ఊహాగానాలు మరింత పెరుగుతున్నాయి. ప్రస్తుతం మృణాల్ ఠాకూర్ తెలుగు, హిందీ భాషల్లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంది. 'దో దీవానే షెహర్ మే' చిత్రం ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రానుండగా, అడివి శేష్‌తో కలిసి నటించిన తెలుగు సినిమా 'డెకాయిట్' ఏప్రిల్ 10న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో మృణాల్ వ్యక్తిగత జీవితం, కెరీర్ రెండూ కూడా వార్తల్లో నిలుస్తున్నాయి.

# తెలుగు నేర్చుకోవడం చాలా కష్టం



'సవాళ్లను స్వీకరించడమంటే నాకిష్టం. కష్టతరమైనది సాధించినప్పుడు కలిగే ఆనందానికి విలువ కట్టలేం' అంటున్నారు బాలీవుడ్ భామ ప్రియాంక చోప్రా. ప్రస్తుతం ఆమె మహేశ్‌బాబుకు జోడీగా రాజమౌళి 'వారణాసి' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ చిత్రబృందం ఓ నేషనల్ ఛానల్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. 'తెలుగుభాషతో మీ ప్రయాణం ఎలా ఉంది?' అని ప్రియాంకను ఆ ఇంటర్వ్యూలో వ్యాఖ్యాత అడగ్గా.. 'నాకు తెలుగు అస్సలు రాదు. నిజానికి తెలుగు భాష నేర్చుకోవడం చాలా కష్టం. మామూలుగా మాట్లాడటం ఒకెత్తయితే.. కెమెరా ముందు డైలాగ్ చెప్పడం మరో ఎత్తు. అందుకే ఈ విషయంలో రాజమౌళి హెల్ప్ తీసుకుంటున్నా. ఆయన నాకు డైలాగ్ అర్థం చెబుతారు. పాత్ర ఇన్‌టెన్షన్‌ని వివరిస్తారు. దాన్ని బట్టి ఓ పదినిమిషాలు దానిపై వర్క్ చేసి, అప్పుడు నా స్టైల్‌లో నేను డైలాగ్ చెప్తున్నా. నిజానికి అది అంత ఈజీ కాదు. అందరి సహకారం వల్లే అది సాధ్యమవుతోంది.' అంటూ సమాధానమిచ్చింది ప్రియాంక.

# మా అమ్మకు మళ్లీ పెళ్లి చేయాలనుంది

## సుప్రీత ఎమోషనల్ కామెంట్స్ వైరల్

టాలీవుడ్ సీనియర్ నటి సురేఖా వాణి తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లోనూ కీలక పాత్రలు పోషిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా 'బొమ్మరిల్లు' సినిమాతో ఆమెకు మంచి పేరు వచ్చింది. కొంతకాలంగా సినిమాలకు గ్యాప్ ఇచ్చిన సురేఖా వాణి ఇప్పుడు తెరపై తక్కువగా కనిపిస్తున్నప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్‌గా ఉంటున్నారు. ఇదిలా ఉండగా ఆమె కుమార్తె సుప్రీత హీరోయిన్‌గా ఇండస్ట్రీలోకి అడుగుపెడుతూ 'అమరావతికి ఆహ్వానం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ చిత్రం ఫిబ్రవరి 13న విడుదల కానుండగా ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సుప్రీత తన తల్లి గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఇంటర్వ్యూలో సుప్రీత మాట్లాడుతూ తన తల్లి సురేఖా వాణికి మళ్లీ పెళ్లి చేయాలనే ఆలోచన తనకు ఉందని వెల్లడించింది. "రీసెంట్‌గా ఈ విషయం అమ్మతో చెప్పాను. కానీ ఆమె మాత్రం నాన్న జ్ఞాపకాలతోనే జీవించాలనుకుంటోంది. ఆ ప్లేస్‌లోకి వేరే ఎవరినీ రానివ్వకూడదని భావిస్తోంది. అదే సమాధానం నాకు చెప్పింది" అని సుప్రీత తెలిపింది. అయితే తాను పెళ్లి చేసుకునేలోపు అయినా అమ్మకు మంచి జీవిత భాగస్వామి దొరికితే బాగుంటుందని కోరుకుంటున్నానని చెప్పింది. "మా అమ్మను బాగా చూసుకునే వ్యక్తి రావాలి. ఆమె చాలా హ్యాపీగా ఉండాలి. ఆమె కోరుకున్నది ఇవ్వాలి. ఆమె స్పేస్‌ను గౌరవించాలి" అంటూ భావోద్వేగంగా స్పందించింది. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులతో కూడా చర్చించామని, వారు కూడా ఓకే అన్నారని తెలిపింది. సురేఖా వాణి కెరీర్ గురించి కూడా సుప్రీత మాట్లాడింది. ఒకప్పుడు తన తల్లి ఎంతో బిజీ ఆర్టిస్ట్ అని, ఇప్పుడు మాత్రం అవకాశాలు తగ్గిపోయాయని పేర్కొంది. మేకప్ వేసుకుని ఏడాదిన్నర దాటిపోయింది. సినిమాల్లో నటించాలని అమ్మకు ఇంకా ఆసక్తి ఉంది. కానీ అవకాశాలు రావడం లేదు అని ఫీల్ అవుతోంది. కనీసం ఒక మంచి పాత్ర వచ్చినా చేయాలని ఉందని చెబుతోంది అని తెలిపింది.

ఈ వ్యాఖ్యలు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇక సుప్రీత హీరోయిన్‌గా పరిచయం అవుతున్న 'అమరావతికి ఆహ్వానం' చిత్రం హారర్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కింది. ధన్య బాలకృష్ణ, ఎస్తేర్, శివకంఠనేని కీలక పాత్రల్లో నటించారు. జీవీకే దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కేఎస్ శంకర్రావు, ఆర్ వెంకటేశ్వరరావు నిర్మించారు. గ్రామీణ నేపథ్యంలో మిస్టరీ, క్షుద్రపూజలు, మూఢనమ్మకాల అంశాలతో కథ నడుస్తున్నట్లు ట్రైలర్ ద్వారా అర్థమవుతోంది. ఫిబ్రవరి 13న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాతో సుప్రీత ఎలా ఆకట్టుకుంటుందో చూడాలి.



# బ్రిటిష్ పాలనపై సామాన్యుడి పోరాటం


## ఘనంగా ప్రారంభమైన 'విప్లవ వీరుడు'!



భారత స్వాతంత్ర్య సంగ్రామ నేపథ్యంలో, సామాన్య ప్రజల వీరోచిత పోరాటాలను వెండితెరపై ఆవిష్కరిస్తూ తెరకెక్కుతున్న చిత్రం 'విప్లవ వీరుడు'. ప్రముఖ నటి ఇంద్రజ కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ సోమవారం హైదరాబాద్‌లోని ఫిలింనగర్ దైవ సన్నిధానంలో పూజా కార్యక్రమాలతో అట్టహాసంగా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ రచయిత పరుచూరి గోపాలకృష్ణ క్లాప్ కొట్టి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నటి ఇంద్రజ మాట్లాడుతూ, తన పాత్రపై ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ చిత్రంలో నేను రాణి భవానిదేవి అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తాను. బ్రిటిష్ వారిని ఎదురించి సామాన్యులు చేసిన పోరాటమే ఈ సినిమా. చరిత్రను ప్రతిబింబించే ఇలాంటి అర్థవంతమైన సినిమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది అని ఆమె పేర్కొన్నారు.నిర్మాత ఏవీ జయరాం మాట్లాడుతూ, ఇది టిప్పు సుల్తాన్ కాలం నాటి కథ అని వివరించారు. వ్యాపారం పేరుతో దేశంలోకి అడుగుపెట్టిన బ్రిటిష్ వారు, భారతీయులను ఎలా దోచుకున్నారనే అంశాలను ఇందులో సహజంగా చూపిస్తున్నట్లు తెలిపారు. దర్శకుడు నాగరాజు రావు మాట్లాడుతూ, ఇది తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని, చరిత్రలో నిలిచిపోయేలా సినిమాను తీర్చిదిద్దుతున్నామని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు.హీరో జైశ్వర్ మాట్లాడుతూ.. విప్లవ వీరుడు పాత్రలో ప్రేక్షకుల ముందుకు రానున్నాను. ఈ పాత్ర నాకు ఎంతో ప్రత్యేకం. సినిమా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు.హీరోయిన్ సోనాలి మాట్లాడుతూ.. నాకు ఇంత అద్భుతమైన అవకాశం ఇచ్చినందుకు ఎంతో కృతజ్ఞతలు. ఇది నా మొదటి సినిమా. మీ అందరి ఆశీర్వాదం కావాలని అన్నారు.

# 'స్పిరిట్' రూమర్లకు చెక్ ..

## - ప్రకాష్ రాజ్ క్లారిటీతో కన్‌ఫ్యూజన్ క్లియర్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ -- దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ డ్రామా 'స్పిరిట్' పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సినిమా అనౌన్స్ అయిన రోజు నుంచే ఈ ప్రాజెక్ట్ చుట్టూ సోషల్ మీడియాలో ఏదో ఒక వార్త హల్‌చల్ చేస్తూనే ఉంది. ముఖ్యంగా నటీనటుల ఎంపిక, కథా నేపథ్యం, షూటింగ్ అప్‌డేట్స్ వంటి అంశాలపై రోజుకో రూమర్ వినిపిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ శరవేగంగా కొనసాగుతున్న తరుణంలో గత కొద్ది రోజులుగా ఓ నెగెటివ్ ప్రచారం జోరందుకుంది. సెట్స్‌లో గొడవలు జరిగాయని, ఒక స్టార్ నటుడు ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నాడని, దర్శకుడు--నటుడి మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ వచ్చాయని సోషల్ మీడియాలో కథనాలు వైరల్ అయ్యాయి. ఈ వార్తలతో అభిమానుల్లో కొంత గందరగోళం నెలకొంది.అయితే ఈ రూమర్లకు చెక్ పెడుతూ ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ స్వయంగా స్పందించడం విశేషం. తాను 'స్పిరిట్' సినిమా నుంచి తప్పుకున్నట్లు వస్తున్న వార్తలను పూర్తిగా ఖండించారు. అసలు తన సన్నివేశాల షూటింగ్ ఇంకా ప్రారంభం కాలేదని, అలాంటప్పుడు ప్రాజెక్ట్ నుంచి ఎగ్జిట్ అయ్యాడని ఎలా ప్రచారం చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వాట్సాప్ ఫ్యాక్టరీల్లో కట్టుకథలు సృష్టించడం మానుకోవాలని కూడా ఘాటుగా స్పందించారు.ప్రకాష్ రాజ్ ఇచ్చిన ఈ స్పష్టతతో వివాదానికి ఫుల్ స్టాప్ పడినట్లైంది. ఆయన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఫ్యాన్స్‌కు రిలీఫ్ ఇచ్చింది. ప్రభాస్ లాంటి భారీ స్టార్ సినిమాలో ప్రకాష్ రాజ్ వంటి అనుభవజ్ఞుడైన నటుడు ఉండటం సినిమా బలాన్ని మరింత పెంచుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఇక చిత్ర యూనిట్ ఇప్పటివరకు రూమర్లపై పెద్దగా స్పందించకపోయినా, షూటింగ్ మాత్రం ప్లాన్ ప్రకారమే సాగుతోందని సమాచారం. త్వరలోనే ప్రకాష్ రాజ్ సన్నివేశాల చిత్రీకరణ కూడా ప్రారంభం కానుందని టాక్ వినిపిస్తోంది. ప్రభాస్‌ను పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొత్తంగా 'స్పిరిట్' చుట్టూ నెలకొన్న హైప్ చూస్తుంటే విడుదల సమయానికి బాక్సాఫీస్ వద్ద భారీ ప్రకంపనలు ఖాయమనే అంచనాలు వినిపిస్తున్నాయి. నెగెటివ్ ప్రచారానికి బ్రేక్ పడిన ఈ తరుణంలో, సినిమాలో ప్రకాష్ రాజ్ పాత్ర ఎంత కీలకంగా ఉండబోతోందో చూడాల్సి ఉంది.

# 19 నెలల బాలికపై కుక్కలు దాడి

**- బాలికకు తీవ్ర గాయాలు - కుక్కల బారి నుండి కాపాడాలి అంటూ స్థానికుల డిమాండ్**

**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** 19 నెలల బాలికపై కుక్కలు దాడి చేసి గాయపరచిన ఘటన కండ్లకోయ లో చోటు చేసుకుంది. కుక్కల దాడిలో బాలిక తీవ్రంగా గాయపడి ఆస్పత్రిపాలైంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కండ్లకోయ గ్రామంలోని వేణు సుప్రజ కూతురు దాక్షిని అనే 19 నెలల బాలిక ఆదివారం రాత్రి ఆరు బయట ఆడుకుంటుండగా కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. చుట్టుపక్కల వాళ్ళు చూసి కుక్కను తరిమి వేసి బాలికను కాపాడారు. ఈ ఘటనలో బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. పాపను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

### వరుస సంఘటనలు జరిగిన పట్టించుకోరా

గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధిలో కుక్కల దాడుల సంఘటనలు వరుసగా జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో సైతం ఇంటిముందు ఆడుకుంటున్న బాబు పై కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. సైకిల్ పై వెళుతున్న ఓ వృద్ధుడిపై కుక్కలు వెంటాడి మరి వృద్ధుడిని గాయపరిచాయి. ఇలాంటి ఘటనలో వెలుగులోకి రానివి ఎన్నో ఉన్నాయి. ఇప్పుడు తాజాగా కండ్లకోయాలో 19 నెలల బాలిక ఆడుకుంటుండగా కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది.

### కుక్కలు బాబోయ్ కుక్కలు

మేడ్చల్ సర్కిల్ పరిధిలోని గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధిలో వీధికి పది కుక్కలు ఉన్నాయి. రోడ్డుపై బైఠాయించి వచ్చిపోయే ప్రయాణికులపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ప్రజలు రోడ్డు పైకి రావాలంటే జంకుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలను బయటకు పంపాలంటే స్థానికులు భయపడుతున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా ఉదయం వేళలో వాకింగ్ చేసే వారి విషయంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. వాకింగ్ చేయాలంటే ప్రజలు భయపడుతున్నారు. రోడ్డుపై బైఠాయించి వాకింగ్ వచ్చే వారిపైకి వెలుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఈ విషయంలో అధికారులు వెంటనే స్పందించి కుక్కల నుండి కాపాడాలి అంటూ స్థానికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



## గుట్టల మల్లన్న కళ్యాణంలో
# పాల్గొన్న సాయి పేట శ్రీనివాస్

- మల్లన్న ఆశీస్సులు ప్రతి
- ఒకరు బాగుండాలి కాంగ్రెస్ సీనియర్ నేత అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధిలోని గౌడవెల్లి గుట్టల మల్లన జాతర లో పాల్గొన్న గుండ్లపోచంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగుండ్లపోచంపల్లి ప్రజలందరూ ఎల్లప్పుడూ, ఆయురారోగ్యాలతో, పిల్లపాలతో, సుఖ సంతోషాలతో, పడి పంటలతో ఆనందంగా ఉండాలని సాయిపేట శ్రీనివాస్ కోరుకున్నట్లు పోరాడు.. మల్లన్న కళ్యాణ మహోత్సవానికి తన వంతు సహాయంగా రూ.50 వేలు అందించినట్లు కూడా సాయిపేట శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్, తల్లారి వెంకటేశ్, ఒడ్డే ప్రవీణ్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లన్న జాతర



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో గౌడవెల్లి మల్లన్న జాతర ను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా జరిగే ఈ మల్లన్న జాతరలో గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పద్మజ జగన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గోమారం శ్రీనివాస్ రెడ్డి, సింగిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, అప్పమ్మ గారి రాజగోపాల్ రెడ్డి, సింహాల్ యాదవ్, కృష్ణ యాదవ్, గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లంపేట చౌరస్తా సమీపంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం... నాగ్‌పూర్ నుంచి మేడ్చల్ వైపు వస్తున్న ఎంహెచ్40సీటీ6412 అనే నంబర్ గల లారీ ఎల్లంపేట చౌరస్తా వద్దకు చేరుకోగా రోడ్డు దాటుతున్న పప్పు కుమార్ రాణాను (29) ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాణా అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు జార్ఖండ్ వాసిగా పోలీసులు గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## సర్పంచ్ అనుముల భాస్కర్ ఆధ్వర్యంలో
# ఆలయాల పునః నిర్మాణానికి శ్రీకారం

- నీలోజిపల్లిలో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామంలో ఆలయాల పునః నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ శ్రీకారం చుట్టారు. గత పంచాయతీ ఎన్నికల సమయంలో గ్రామాభివృద్ధి దిశగా ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా ఈ పనులను ప్రారంభించినట్లు సర్పంచ్ భాస్కర్ తెలిపారు.గ్రామంలో ఆధ్యాత్మికతను రేకెత్తించే విధంగా శ్రీ మహాలక్ష్మి, పోచమ్మ, నల్ల పోచమ్మ ఆలయాలను పునః నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. ఆలయాల అభివృద్ధితో గ్రామంలో భక్తి భావన పెంపొందడంతో పాటు గ్రామ ఐక్యత మరింత బలపడుతుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ అనుముల భాస్కర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి అంటే కేవలం మౌళిక సదుపాయాలే కాకుండా ప్రజల ఆధ్యాత్మిక భావాలను కాపాడటం కూడా ముఖ్యమని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని, అందులో భాగంగానే ఆలయాల పునః నిర్మాణ పనులు ప్రారంభించామని తెలిపారు.ఆలయాలను భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా అభివృద్ధి చేస్తామని, గ్రామ ప్రజల సహకారంతో పనులను త్వరగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా గ్రామ సమగ్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని సర్పంచ్ భాస్కర్ స్పష్టం చేశారు.

## జీవితాంతం కాలేయ రక్షణ కోసం
# హెపటైటీస్ బి వ్యాక్సిన్

- డాక్టర్. లలిత దేవి



రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్) హెపటైటీస్ బి వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా హెపటైటీస్ బి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. లలిత దేవి తెలిపారు. మైలార్ దేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆమె పాల్గొని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్. శిభా కు స్వయంగా మొదటి వ్యాక్సిన్ టీకా వేసి లాంచనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు హెపటైటిస్ బి అనేది కాలేయానికి సంక్రమించే వైరల్ ఇన్ఫెక్షన్ అని, ఇది సాధారణ సమస్య అయినప్పటికీ దీర్ఘకాలిక వ్యాధిగా మారి ప్రాణాంతకంగా మారవచ్చని తెలిపారు. ఈ వ్యాధి లక్షణాలలో ముఖ్యంగా ముదురు రంగు మూత్రం, వికారం, అలసట, కడుపులో తీవ్రమైన నొప్పి, జ్వరం, కీళ్ల నొప్పులు ఉంటాయని తెలిపారు. అయితే ఈ వ్యాధికి గురైన చాలా మందిలో ఎలాంటి లక్షణాలు కనిపించక పోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బందికి వ్యాక్సిన్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పిఎచ్‌సి వైద్యాధికారి డాక్టర్. రేఖ, డాక్టర్. సుబ్రమణ్యం, ఎచ్ఈఓ. కేశవ్, సాజిద్, ఎస్ యుఓ. నారాయణ, సిహెచ్ ఓ. కేజ్యా, సుపర్‌వైజర్. సురేఖ, రాజేష్, సీనియర్ టీబీ లాబ్ సుపర్‌వైజర్ రహీం, ఎంఎల్‌ఎచ్‌పి లు పాల్గోన్నారు.


# ప్రజాస్వామ్య బలానికి ఓటు హక్కే ఆధారం

- వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు: అతికం రాజశేఖర్ గౌడ్



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడి అత్యంత ముఖ్యమైన హక్కు అని తెలంగాణ వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును స్వేచ్ఛగా, బాధ్యతతో వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఓటు ద్వారా ప్రజలు తమ నాయకులను ఎన్నుకోవడమే కాకుండా, అవసరమైతే మార్చే శక్తి కూడా కలిగి ఉంటారని తెలిపారు. అభివృద్ధి దిశగా పనిచేసే నాయకులను గుర్తించి వారికి మద్దతు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా పట్టణాల పురోగతికి కృషి చేసే వారికి ప్రజలు ఓటు వేయాలని అన్నారు.ఓటింగ్ శాతం పెరిగినప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని, ప్రతి ఓటు విలువైనదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# శశాంక్ హాస్పిటల్,శశాంక్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆటల పోటీలు



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** సేవాలాల్ జయంతి సందర్భంగా శశాంక్ హాస్పిటల్, శశాంక్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిజాంబాద్,కామారెడ్డి ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ 11,12 రోజున నిర్వహించడం జరుగుతున్నది. దీనికి సహకరించిన డాక్టర్ కేతావత్ మోతిలాల్ డాక్టర్ కేతవత్ చంద్రకళ కు స్వల్ప బండ తాండ యువకులు ధన్యవాదములు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి పది వేలు. రెండవ బహుమతి ఆరు వేలు. ప్రతి టీం ఎంట్రీ ఫీజు.ఐదు వందలు. భోజన సౌకర్యం కలదు. అని హంసర్ నాయక్, మేనేజ్మెంట్ సంప్రదించవలసిన నెంబర్ తిరుపతి 8500837693 నాయక్ భాయ్ 8897420098 శేఖర్.8106049656.

# మంథని మున్సిపల్ " పీఠం " హస్త గతమే

- మంథని మున్సిపల్ వార్ వన్ సైడే....
- 13 వార్డులు కాంగ్రెస్ క్లీన్ స్వీప్ దిశగా ముందుకు....
- మంథని అభివృద్ధి శ్రీధర్ బాబు తోనే సాధ్యమాట
- 13 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఖాయం
- మంథని పట్టణ అభివృద్ధి కోరుకుంటున్న ప్రజలు...



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపల్ చైర్మన్ పీఠం హస్త గతం కానుంది. ఎందుకంటే మంథని పట్టణ అభివృద్ధినీ ప్రజలు కోరుకుంటున్నారు.ఎందుకంటే రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ముఖ్యంగా మంత్రి శ్రీధర్ బాబు కీలక మంత్రి పదవిలో ఉండడం. రాష్ట్ర ప్రభుత్వాన్ని అన్ని తనై నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు.ఇప్పటికే మంథని పట్టణంలో అనేక అభివృద్ధి పనులకు కార్యక్రమాలు పూర్తి చేశారు.మంథని పట్టణమును అన్ని విధాలుగా అభివృద్ధి కృషి చేసేందుకు ప్రణాళికలు కూడా రచిస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేస్తే వార్డులు అభివృద్ధి చేసి తీరుతానని మంథని పట్టణమును సర్వతోముఖంగా అభివృద్ధి వైపు నడిపిస్తాడని ప్రజలు చర్చించుకుంటున్నారు.దీంతో మంథని మున్సిపల్ వార్ వన్ సైడ్ కాబోతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. 13 వార్డుల్లో నిలుచున్న అభ్యర్థులు గెలుపు దిశగా ముందు ఉన్నారు.13 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఖాయము కానున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.దీంతో కాంగ్రెస్ మంథని పట్టణంలో 13 క్లీన్ స్వీప్ చేయనున్నట్లు తెలుస్తోంది.మంథని అభివృద్ధి శ్రీధర్ బాబు తోనే సాధ్యమానీ అంటున్నారు ప్రజలు.మంథని పట్టణ ప్రాంత వాసులు అందరూ అభివృద్ధి కోరుకుంటున్నారు.

## హైదరాబాద్‌లో భారత్ ఎండీ ఫౌండేషన్
# ఆధ్వర్యంలో వైద్య శిబిరం

- డ్యూషెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీ పరిశోధనకు దోహదం




**కాప్రా(ప్రశ్న న్యూస్)** డ్యూషెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీపై పరిశోధనను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో భారత్ ఎండీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని కాప్రాలో వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మైసూరు లోని జె ఎస్ ఎస్ ఆసుపత్రి, జె ఎస్ ఎస్ మెడికల్ కాలేజ్, జె ఎస్ ఎస్ ఉన్నత విద్యా పరిశోధనా అకాడమీ సహకారంతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డ్యూషెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీగా నిర్ధారణ అయిన పిల్లలు మరియు వారి తల్లులు పాల్గొన్నారు. పరిశోధనలో భాగంగా రక్త నమూనాలు సేకరించి, డ్యూషెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీకి సంబంధించిన జీవ సూచికల గుర్తింపు ప్రాజెక్ట్ కోసం వినియోగించారు. ఈ నమూనాలను జె.ఎస్.ఎస్ బృందం పరిశీలిస్తూ, వ్యాధిపై అవగాహన పెంపొందించడం, నిర్వహణలో మెరుగైన విధానాలు అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేస్తోంది.వైద్య పరిశోధనతో పాటు, ఈ శిబిరం కుటుంబాలకు పరస్పరం కలుసుకునే, అనుభవాలను పంచుకునే వేదికగా నిలిచింది. అనుభవం గల తల్లిదండ్రులు కొత్తగా ఈ సమస్యను ఎదుర్కొంటున్న తల్లిదండ్రులకు మార్గనిర్దేశం చేసి ధైర్యం నింపారు. దీంతో డ్యూషెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీతో బాధపడుతున్న కుటుంబాల మధ్య ఐక్యత, పరస్పర సహకారం మరింత బలపడింది.ఈ కార్యక్రమానికి తమ విలువైన సమయాన్ని కేటాయించి, అనుభవాలను పంచుకున్న రోగులు, తల్లిదండ్రులకు భారత్ ఎండీ ఫౌండేషన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. తమ కార్యక్రమాలకు అసలైన బలం తాము నిర్మిస్తున్న సమాజమేనని సంస్థ పేర్కొంది.ఈ కార్యక్రమం విజయవంతానికి అంకితభావంతో పనిచేసిన స్వచ్ఛంద సేవకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. డ్యూషెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీ జీవ సూచికల పరిశోధనను ముందుకు తీసుకెళ్లడమే కాకుండా, కుటుంబాలు ఒకరికొకరు బలం చేకూర్చుకునే వేదికగా ఈ వైద్య శిబిరం నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో సువేత, రితికా చోర్డియా, తన్మయి, చరణ్, సాయి అనురాగ్, సుప్రజ నమాల, రమేష్ యాదవ్, ఆశ్రిత గంటి, మహేశ్రీ అయ్యగారి, సహితి వడ్లమాని, ప్రణతి కర్ర, పల్లవి నాగలక్ష్మి ఆలూరి, నవ్య ఈగా, వెంకట్ రెడ్డి, నదీర్ అమాన్, మహేశ్ ఈగా తదితరులు పాల్గొన్నారు.

# తార్నాక సర్కిల్ అక్రమ నిర్మాణాల అడ్డా

## అధికారుల నిర్లక్ష్యానికి హద్దుల్లేవు

**చర్యలు మరిచి చేతులెత్తేస్తున్న అధికారులు**
**అక్రమ నిర్మాణాలకు అధికారులకు టైం బాండ్ ఉందా.?**
**అక్రమ నిర్మాణాల వల్ల ప్రజల భద్రతతో చెలగాటం**
**డిప్యూటీ మేయర్ ఇలాకాలోనే ఇన్ని అక్రమ నిర్మాణాల**





తార్నాక (ప్రశ్న న్యూస్) తార్నాక సర్కిల్ పరిధి ప్రస్తుతం అక్రమ నిర్మాణాలకు స్వర్గధామంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపైకి చొచ్చుకొచ్చిన షెడ్లు, అనుమతులు లేకుండా ఎత్తైన భవనాలు, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలు ఇవన్నీ కళ్ల ముందే జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేయడానికి వెళ్లిన ప్రజలకు "నా టైమ్ లో కాలేదు, గత అధికారి పీరియడ్ లో స్లాబులు వేశారు. ఇప్పుడు గోడలు కట్టుకుంటున్నారు నేను ఎలా ఆపాలి అంటూ తిరిగి ఫిర్యాదుదారులనే ప్రశ్నిస్తున్నారు అధికారులు, ఇప్పుడు నేను చర్యలు తీసుకోలేను" అంటూ సమాధానం ఇవ్వడం అధికారుల అవినీతికి నిదర్శనంగా మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ప్రశ్నించగానే తప్పించుకునే ప్రయత్నాలు

అక్రమ నిర్మాణాలు ఎలా సాగుతున్నాయన్న ప్రశ్నలు ఎదురైతే టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఒకరిపై ఒకరు బాధ్యత నెట్టేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. అధికారులు కూడా ఇలానే మాట్లాడడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని జిహెచ్ఎంసి లో టౌన్ ప్లానింగ్ విభాగం పూర్తిగా అవినీతిలో కొట్టుమిట్టాడుతుందన్నారు. నోటీసులు ఇవ్వాల్సిన చోట మౌనం, కూల్చివేతలు జరగాల్సిన చోట నిర్లక్ష్యం కనిపిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పత్రికలో కథనాలు వచ్చిన అధికారులు మౌనంగా ఉంటున్నారంటే దాని వెనుక భారీగా లంచాలే కారణమని ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్లే జిహెచ్ఎంసిలో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్నాయి.

### అక్రమాలకు అడ్డుకట్ట ఎక్కడ.?

మున్సిపల్ నిబంధనల ప్రకారం అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టితే వెంటనే చర్యలు తీసుకోవాల్సి ఉండగా, తార్నాక సర్కిల్‌లో మాత్రం అవే నిర్మాణాలు పూర్తి దశకు చేరుతున్నాయి. ఇది అధికారుల మౌన సహకారమేనా.? లంచాల ముసుగులో సాగుతున్న వ్యవహారమా.? అనే అనుమానాలకు తావిస్తోంది. అధికారులు చర్యలు తీసుకోకుండా చోద్యం చూడడం ఏమిటని, డిప్యూటీ, జోనల్ కమిషనర్లు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఉన్నత అధికారులు అయ్యుండి కూడా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుంటే ఇక మున్సిపల్ చట్టం పేద ప్రజల కోసమేనా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తార్నాక లో డిప్యూటీ మేయర్ ఇంటి పక్క వీధిలో పక్కింటి నెంబర్ 12-13-104 లో నిబంధనలకు విరుద్ధంగా దర్జాగా ఇంత భారీ అక్రమ నిర్మాణం జరుగుతుంటే అధికారులు చర్యలు తీసుకోకుండా చోద్యం చూడడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇందులో అధికారుల లంచావతారమా.? లేక రాజకీయ నాయకుల అస్త్రమా.? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

### అక్రమ నిర్మాణాలతో ప్రజల అవస్థలు

జిహెచ్ఎంసి పరిధిలో జరుగుతున్న అనేక అక్రమ నిర్మాణాల వల్ల రోడ్లు ఇరుకుగా మారుతున్నాయి, ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయి, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు వెళ్లలేని పరిస్థితి నెలకొంటోంది. అయిన టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించకపోవడం ఘోరంగా మారింది. ప్రజల భద్రతపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిపై ప్రశ్నార్థకంగా మారింది. సాక్షాత్ ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ శాఖలోని ఇంత అవినీతి చోటు చేసుకుందంటే ఇక మున్సిపల్ లో కమిషనర్ల పాలన ఎంత అద్వాన్నంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా ఉన్నతాధికారుల జోక్యం అవసరం తార్నాక సర్కిల్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విజిలెన్స్ విచారణ జరపాలి, బాధ్యులైన టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# కవిత జైలుకు వెళ్తే కేటీఆర్, హరీశ్ సీఎం కావాలని చూస్తున్నారు

**- కవిత అంశాలపై రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారం, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికరంగా స్పందించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుమల శ్రీవారి లడ్డూ వ్యవహారంపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, అది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యవహారమని ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు. కానీ తెలంగాణలోని అన్ని దేవాలయాలలో విజయ డెయిరీ నెయ్యినే ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. కల్వకుంట్ల కుటుంబం గురించి కూడా ఆయన మాట్లాడారు. కవిత జైలుకు వెళితే కేటీఆర్, హరీశ్ రావు ముఖ్యమంత్రి అవుదామని చూస్తున్నారని వ్యాఖ్యానించారు. మన ఇంటి బిడ్డను బాగా చూసుకుంటే ఏ సమస్య ఉండదని అన్నారు. ఇంటి సమస్యను కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. కలిసి సంపాదించారు, పంపకాల్లో తేడా రావడంతో ఇప్పుడు కొట్టుకుంటున్నారని విమర్శించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే మనకు నష్టం వాటిల్లుతుందని ముఖ్యమంత్రి అన్నారు. తాను ఏ ఎన్నికైనా సీరియస్‌గానే తీసుకుంటానని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు గురించి మాట్లాడుతూ, ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కీలక వ్యక్తి అన్నారు. అతడు 20 నెలలు విదేశాల్లో ఉన్నారని, భారత్‌కు తీసుకు రావడానికి కేంద్రం సహకరించలేదని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభాకర్ రావును స్వదేశానికి తీసుకు వచ్చామని అన్నారు. ఆ తర్వాతే కేసు విచారణ వేగవంతమైందని ముఖ్యమంత్రి తెలిపారు.

# టీ20 వరల్డ్ కప్ వివాదం

**- పాకిస్థాన్ డిమాండ్లకు ఐసీసీ నో**




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) టీ20 ప్రపంచకప్‌లో భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌ను బహిష్కరిస్తామని బెదిరించిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ), ఐసీసీ మధ్య నెలకొన్న వివాదం తుది అంకానికి చేరుకుంది. ఈ ప్రతిష్ఠంభనను తొలగించేందుకు పీసీబీ, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ), ఐసీసీ మధ్య జరిగిన సమావేశంలో పాకిస్థాన్ పెట్టిన పలు కీలక డిమాండ్లను జై షా నేతృత్వంలోని ఐసీసీ తిరస్కరించినట్లు తెలుస్తోంది. దాదాపు రూ.4,000 కోట్ల విలువైన ఈ మ్యాచ్‌ను కాపాడుకునేందుకు జరిగిన చర్చల్లో పీసీబీ కొన్ని ప్రధాన షరతులు విధించింది. అయితే, భారత్‌కు సంబంధించిన డిమాండ్లను ఐసీసీ సున్నితంగా తిరస్కరించింది. ఈ చర్చల వివరాలను ఎన్డీటీవీ తన కథనంలో వెల్లడించింది.

**- పాక్ డిమాండ్లు.. ఐసీసీ స్పందన**

టీ20 ప్రపంచకప్‌లో ఆడని బంగ్లాదేశ్‌పై ఎలాంటి ఆర్థిక జరిమానా విధించరాదని పాకిస్థాన్ కోరగా, ఆ నిర్ణయం ఇప్పటికే తీసుకున్నామని ఐసీసీ స్పష్టం చేసింది. బంగ్లాదేశ్‌కు నష్టపరిహారంగా అదనపు ఐసీసీ ఈవెంట్ కేటాయించాలని పీసీబీ డిమాండ్ చేయగా, వచ్చే సైకిల్‌లో అండర్-19 ప్రపంచకప్‌ను పరిశీలిస్తామని ఐసీసీ హామీ ఇచ్చింది. అయితే, భారత్-పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్ జరిగేలా చూడాలని, అలాగే భారత్, పాక్, బంగ్లాదేశ్‌లతో ట్రై-సిరీస్ నిర్వహించాలని పీసీబీ చేసిన ప్రతిపాదనలను ఐసీసీ తోసిపుచ్చింది. ద్వైపాక్షిక సిరీస్‌లు, పర్యటనలు తమ పరిధిలోకి రావని, అవి పూర్తిగా రెండు దేశాల బోర్డులు నిర్ణయించుకోవాల్సిన విషయాలని స్పష్టం చేసింది. 2026లో భారత జట్టు బంగ్లాదేశ్‌లో పర్యటించేలా చూడాలన్న విజ్ఞప్తిని కూడా ఇదే కారణంతో తిరస్కరించింది. ఈ పరిణామాల నేపథ్యంలో తమ దేశ ప్రధానితో సంప్రదింపుల కోసం 24 గంటల సమయం కావాలని పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ కోరారు. తదుపరి సమావేశం త్వరలో జరగనుండగా, రాబోయే 24 గంటల్లో ఐసీసీ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# గాంధీ సిద్ధాంతం పాతర..

# గాంధీ నోటు జాతర

**నేటి వ్యవస్థలో బానిసగా ఓటరన్న**
**పురపాలక సంఘం ఎన్నికల్లో నోట్ల కట్టల నాయకులదే హవా**
**కనిపించిన ఓటరు చైతన్య కార్యక్రమాల జాడ**
**ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే ఎన్నుకొనే ప్రభుత్వ విధానాన్ని ప్రజాస్వామ్యం అంటారనే సిద్ధాంతం మసకబారుతుంది. ఎన్నికలో కావాల్సింది గాంధీ సిద్ధాంతం కాదు గాంధీ బొమ్మ ఉన్న నోటు అంటూ గాంధీజీ సిద్ధాంతాన్ని పాతర పెడుతున్నారు ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలో పోటీ చేస్తున్న రాజకీయ నాయకులు**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) పురపాలక సంఘం ఎన్నికల్లో నోట్ల జాతర మొదలైంది. సమాజంలో ప్రతి ఒక్కరు సమానులే స్వతంత్ర దేశంలో అందరికీ రాజకీయ స్వేచ్ఛ, సమానత్వం హక్కులు ఉన్నాయి అని తెలిపి సామాన్యుడి చేతిలోని వజ్రాయుధం వంటి ఓటు హక్కు రాజకీయ నాయకుల చేతిలోకి వెళ్లి ప్రలోభాలకు బానిసైపోయింది. ప్రజాస్వామ్యాన్ని కుని చేస్తున్నది రాజకీయ నాయకులే కాదు నాయకుల కింద కీళ్ళ బొమ్మలుగా ఉండే వారు కూడా ఇందులో ముఖ్య వ్యక్తులే అంటున్నారు సామాజిక కార్యకర్తలు. బడా నాయకుల కిందబానిసలుగా ఉండడమే కాకుండా ప్రజలను, చుట్టూ ఉండే వారిని కూడా ఎన్నికల తాయిలాలతో ఓటును అమ్ముకునేల ప్రలోలబలకు గురిచేస్తూ సామాన్య ప్రజలను సైతం బానిసలుగా తయారు చేస్తున్నారు అనేది నిప్పులాటి నిజం అంటున్నారు సామాజిక నిపుణులు. చోట లీడర్లు పబ్బం గడుపుకోవడానికి ప్రజల స్వేచ్ఛను హరిస్తున్నారు. సమాజంలో పేరు, డబ్బు కోసం ఓటు అమ్ముకుని కాలం వెల్లదీసే వారికి సొంత భావ ప్రకటన, వ్యక్తిత్వం స్వాతంత్రం ఉండదు అనేది వాస్తవం. అంటరాని వారి కన్నా ఓటును అమ్ముకుని బానిసగా ఉండటమే హీనం అనేది ప్రతి ఒక్క ఓటరు తెలుసుకోవాలి.

### చైతన్య కార్యక్రమాలు ఎక్కడ.?

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలో ఓటర్ చైతన్య కార్యక్రమాలు కొన్నిచోట్ల అడపాదడపా కనిపించిన కొన్ని వార్డులలో మచ్చుకైన కనిపించకపోవడం శోచనీయం. జిల్లా అధికారులు పురపాలక శాఖ అధికారులకు ఓటరు చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ కనీసం కనిపించకపోవడం విశేషం.

### ఓటు హక్కుకు ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అధికారులదే

నిరక్షరాస్యులకు, ప్రజలకు, యువతకు పూర్తిస్థాయిలో ఓటుకు ఉన్న విలువ, ప్రజాస్వామ్య సిద్ధాంతాలు, పాలకులు ఎంచుకునే విధానాన్ని చెప్పడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు అనేది నగ్నసత్యగా కనిపిస్తుంది. ప్రకృతి విపత్తు వచ్చే ముందు ప్రభుత్వం ప్రమాద హెచ్చరికలు జారీ చేసినట్లే ఎన్నికలకు ముందు ప్రజాస్వామ్య సిద్ధాంతాన్ని, ఓటు హక్కుకు ఉన్న ఆవశ్యకతను ప్రజలకు తెలియజేస్తూ ప్రజాస్వామ్య దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది. నాయకుల హడావుడితో చోట లీడర్లు గ్రూపులు తయారు చేసి ముక్క, చుక్క అంటూ దావత్ లు ఏర్పాటు చేసి మరుసటి రోజే పార్టీ కండువా కప్పి పార్టీ మారుస్తు విలువలు లేని రాజకీయం చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

### ఓటు హక్కుకు ఉన్న ఆవశ్యకతను, ప్రాధాన్యత ఏది

మరొక రకం ప్రచారం మా అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తే ప్రభుత్వ పథకాలు నీ ఇంటి ముందు పెడుతా మీకు తగు న్యాయం చేస్తా అంటూ ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసి ప్రజాస్వామ్య వ్యవస్థను కూకటి వేళ్ళతో పీకేస్తున్నారు. ప్రభుత్వం ఓటరు చైతన్య కార్యక్రమాలు పూర్తి స్థాయిలో చేపట్టలేదు అనేది నిజమంటున్నారు ప్రజలు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాగం ఓటు చిత్రం, ఓటు హక్కుకు ఉన్న ఆవశ్యకతను, ప్రాధాన్యత గురించి భవిష్యత్తులోనైనా ప్రజలకు తెలిపి ఓటర్లను చైతన్యవంతులను చేయాలని మేధావులు, సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

# ఉత్పత్తులకు బ్రాండింగ్, నాణ్యతే ముఖ్యం

**- రూ.300 కోట్లతో ఎస్టీపీల నిర్మాణం వేగవంతం చేయాలని సూచన**



అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు మంత్రులు, కార్యదర్శులతో కీలక సమావేశం నిర్వహించారు. ఐదో బ్లాకులో జరిగిన ఈ సమావేశంలో ప్రొడక్ట్ పర్ఫెక్షన్, స్వచ్ఛాంధ్ర, గ్రీన్ కవర్ వంటి పలు అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. నాణ్యమైన ఉత్పత్తులకు సరైన బ్రాండింగ్ జోడిస్తేనే మెరుగైన మార్కెట్ సాధ్యమవుతుందని, ఈ దిశగా అధికారులు దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల కోసం 'స్వయం' అనే పేరుతో ప్రత్యేక బ్రాండ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ బ్రాండ్ ద్వారా వారి ఉత్పత్తులకు అతిపెద్ద మార్కెట్ అందుబాటులోకి వస్తుందన్నారు. అరకు కాఫీ తరహాలోనే కోకో పంటకు కూడా మంచి బ్రాండ్ తీసుకురావాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులపై దృష్టి సారించాలని ఆదేశించారు. నగరాల్లో మురుగునీటి శుద్ధి ప్లాంట్ల (ఎస్టీపీ) నిర్మాణం కోసం అవసరమైన భూసేకరణ చేపట్టాలన్నారు. రూ.300 కోట్ల వ్యయంతో ఈ ప్లాంట్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, దీనికి అవసరమైన నిధులను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) సమకూరుస్తుందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో పేరుకుపోయిన చెత్తను (లెగసీ వేస్ట్) వేగంగా తొలగించాలని స్పష్టం చేశారు.

**- 50శాతం పచ్చదనమే లక్ష్యం**

రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఉగాది నుంచి పాఠశాలల్లో దేశీయ వృక్ష జాతుల పెంపకంపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వాములను చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. తీరప్రాంత కోత నివారణకు ఉపముఖ్యమంత్రి చేపట్టిన ప్రాజెక్టును అభినందించిన సీఎం, కోతను అరికట్టడంతో పాటు రైతులకు ఆదాయం అందించేలా ఆర్కిడ్స్ సాగును ప్రోత్సహించాలని సూచించారు.

# అంగన్వాడీలపై సర్పంచులకు పూర్తి పర్యవేక్షణ హక్కులు

**- అంగన్వాడీ పర్యవేక్షణకు 11 మంది సభ్యులతో కమిటీ - అంగన్వాడీల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, పౌష్టికాహార పంపిణీలో పారదర్శకత పెంచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను అప్పగిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. పౌష్టికాహారం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడం, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం అందేలా చూడడమే ఈ నిర్ణయానికి ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం పేర్కొంది. గత రెండేళ్లపాటు గ్రామాల్లో ఎన్నికైన పాలకవర్గాలు లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణలో లోపాలు తలెత్తినట్లు ప్రభుత్వం గుర్తించింది. పలుచోట్ల పౌష్టికాహారం పక్కదారి పడుతున్నట్లు వచ్చిన నివేదికల నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన పంచాయతీ పాలకవర్గాలకు ఈ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో సర్పంచ్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీలో సర్పంచ్ ఛైర్మన్‌గా ఉండగా, అంగన్‌వాడీ టీచర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఏఎన్ఎం, పాఠశాల సైన్స్ టీచర్, ఒక రిటైర్డ్ ఉద్యోగి, చిన్నారుల తల్లులు తదితరులతో కలిపి మొత్తం 11 మంది సభ్యులు ఉంటారు. ఈ కమిటీ ప్రతి నెలా అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే బియ్యం, పప్పు,బాలామృతం,గుడ్లు, పాలు వంటి సరుకుల నాణ్యతను,పంపిణీ విధానాన్ని తనిఖీ చేస్తుంది. ఆరోగ్యలక్ష్మి పథకం కింద గర్భిణులు, బాలింతలకు అందించే భోజనంపై కూడా పర్యవేక్షణ ఉంటుంది. లక్షల రూపాయల విలువైన పోషకాహారం లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూడటమే కమిటీ ప్రధాన విధిగా ప్రభుత్వం స్పష్టం చేసింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588